

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
కరీంనగర్
ఆదివారం | అక్టోబర్ 29, 2023 | www.navatelangana.com

ఉన్న సాంచాలు అమ్ముకున్నాం..

5లో...

- కేటీఆర్ పద్మశాలీలకు చేసిందేమీ లేదు
- జిల్లా పద్మశాలి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కొండ ప్రతాప్
- పద్మశాలీలనే ఎమ్మెల్యేగా ఎన్నుకుంటామని హెచ్చరిక



హమాలీల సంక్షేమానికి పాటుపడే వారికే మద్దతు

సీఐటీయూ రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి

5లో...



డి.శ్రీధర్‌బాబు – మంథని | టి.జీవన్‌రెడ్డి – జగిత్యాల | అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ – ధర్మపురి | ఆది శ్రీనివాస్ – వేములవాడ | విజయరమణారావు – పెద్దపల్లి | మక్కాన్‌సింగ్ – రామగుండం

6 గ్యారంటీ?

గత ఎన్నికల్లో టఫ్ ఫైట్ ఇచ్చిన నేతలే మళ్లీ బరిలోకి...

- మంథనిలో తిరుగులేని నేతగా సిట్టింగ్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు
- పలు సంస్థల సర్వేల్లో కాంగ్రెస్ ఖాతాలోకి జగిత్యాల, పెద్దపల్లి స్థానాలు
- వేములవాడలో 'ఆది'కి కలిసిరానున్న సానుభూతి, నాన్‌లోకల్ ప్రత్యర్థి
- తృటిలో ఓడిన 'అడ్లూరి'కి ఈసారి గెలుపు ఖాయమనే సంకేతాలు
- రామగుండంలో దూకుడుగా మక్కాన్‌సింగ్ ఎఫర్ట్
- మిగిలిన స్థానాల్లో బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్‌గానే పోరు
- ఆరుగ్యారంటీలు, డిక్లేషన్లతో పెరిగిన కాంగ్రెస్ గ్రాఫ్

నవతెలంగాణ – కరీంనగర్
ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రజానీకం కాంగ్రెస్‌ను ప్రజలు రెండుసార్లు తిరస్కరించారు. ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలని ఆ పార్టీ పట్టుదలతో ఉంది. అన్ని వర్గాలకూ డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీ స్కీముల మేనిఫెస్టోతో క్రమంగా తన గ్రాఫ్ పెంచుకుంది. ఈ ప్రభావం సహా ఉమ్మడి జిల్లాలోని పలుస్థానాల్లో బలమైన నేతలు రంగంలోకి దిగడం, గత ఎన్నికల్లో గట్టి పోటీనిచ్చి మరీ స్వల్ప ఓట్ల తేడాతో ఓడినవారే కావడం గమనిస్తే ఆరు స్థానాలు గ్యారంటీగా గెలుచుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అభ్యర్థుల బలాబలాలు, వారికి ఉన్న గెలుపు అవకాశాలు లెక్కచూసుకుని మరీ లిస్టు ఫైనల్ చేసిన కాంగ్రెస్ హైకమాండ్ ఉమ్మడి జిల్లాలో 13 స్థానాలకుగాను కరీంనగర్, సిరిసిల్ల మినహా అన్ని స్థానాల్లో గెలుపుగుర్రాలను రంగంలోకి దింపింది. రామగుండం ఎన్నికల్లో మిగతా 2లో...

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఈసారి ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. అధికార పార్టీకి కొన్ని స్థానాల్లో అంత ఈజీగా అధికారం దక్కే అవకాశాలు కనిపించడం లేదు. కరీంనగర్, హుజూరాబాద్ మినహా మిగిలిన స్థానాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌గానే పోటీ ఉండనుండగా.. అందులో ఆరింటిలో గెలుపుఖాయమనే సంకేతాలు కనిపిస్తున్నాయి. మంథనిలో తిరుగులేని నేతగా కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఉండగా.. పక్కనే పెద్దపల్లి, రామగుండంలోనూ కాంగ్రెస్ హవా కనిపిస్తోంది. వేములవాడలో ప్రతిసారీ రెండోస్థానంలో నిలుస్తున్న ఆది శ్రీనివాస్‌కు ఈసారి జనంలో సానుభూతికి తోడు ప్రత్యర్థి నాన్‌లోకల్ అనే భావన కలిసొచ్చేలా కనిపిస్తోంది. గత ఎన్నికల్లో తృటిలో ఓటమిపాలైన అడ్లూరి కూడా ఈసారి గెలుపుకోసం గట్టిప్రయత్నమే సాగిస్తుండటం గమనార్హం. ఈ నాలుగు స్థానాలు సహా జగితాల, ధర్మపురి కూడా కాంగ్రెస్ ఖాతాలోకే వెళ్తాని పలు సంస్థల సర్వే రిపోర్టులూ వెల్లడించడం చూస్తుంటే 'ఆరుగ్యారంటీ స్కీముల' మాదిరిగానే ఆరు స్థానాల్లో 'హస్తం' గెలుపుబాట సులువనే చర్చ సాగుతోంది.



బీఆర్ఎస్ సమర శంఖం..

- యువకిశోరం ఎన్నికల ప్రచార జోరు
- అభివృద్ధిని వివరిస్తూనే ప్రత్యర్థులపై విమర్శనాస్త్రాలు

మిగతా 2లో...

ఆర్ఎఫ్‌సీఎల్ బాధితులకు న్యాయం చేస్తా..



- బాధితులకు పూర్తి స్థాయిలో డబ్బులు ఇప్పిస్తా
- కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్

నవతెలంగాణ–గోదావరిఖని: మూత పడిన ఎఫ్‌సీఐని కాంగ్రెస్ ప్రభుత్వం పున:ప్రారంభం చేసి, ఈ ప్రాంతం వారికి ఉద్యోగాలు కల్పించాలని ఆర్ఎఫ్‌సీఎల్‌ను తీసుకొస్తే... స్థానిక శాసన సభ్యుడు ఉద్యోగాలు అమ్ముకున్నారని రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆరోపించారు. శనివారం ఉదయం ఆర్ఎఫ్‌సీఎల్ గేట్ వద్ద ఆయన కార్మికులను కలిసి మట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు భూములు ఇచ్చి, ఊరును త్యాగం చేసిన పిల్లలు, డిగ్రీలు, పీజీలు చదివిన కూడా కూలీ పనికి లక్షల రూపాయల డబ్బులు పెట్టి కొనాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యోగాల కోసం డబ్బులు పెట్టి మోసపోయిన కుటుంబాలకు కచ్చితంగా 100శాతం డబ్బులు ఇప్పిస్తామని, మోసం చేసిన వారిని జైలుకు పంపిస్తామని అన్నారు. తనను రాజకీయంగా అంతం చేయాలని చూస్తున్నారని అన్నారు. కార్మికులు ఎవరికి భయపడకుండా ధైర్యంగా ఉండాలని, మీకు అండగా నేనున్నానని, నాపై కేసులు పెట్టిన జైలుకు పంపిన మీ పక్షాన పోరాటం చేస్తానన్నారు.రామగుండు ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులున్నారు.

ఎన్నికలను పక్కా ప్రణాళికతో పారదర్శకంగా నిర్వహించాలి

- సీ-విజిల్, సువిధ యాప్‌ల గురించి అవగాహన కల్పించాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- నాలుగు జిల్లాల అధికారులతో సమీక్ష

2లో...



‘ఆరు సీట్లు గ్యారంటీ’?

మొదటి పేజీ తరువాయి...

ప్రతిసారీ ఫలితాలు విలక్షణంగానే ఉంటాయి. అక్కడ సోమారపును ఇండిపెండెంట్‌గా గెలిపించిన జనం ఏఐఎఫ్‌బీ పార్టీ నుంచిపోటీ చేసిన కోరుకంటి చందర్‌నూ ఆదరించారు. ఈ క్రమంలో గతంలో స్వతంత్ర్య అభ్యర్థిగా, కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసిన మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ ఈసారి అధికార పార్టీ అభ్యర్థికి బలమైన ప్రత్యర్థిగా పోటీ చేస్తున్నారు. అక్కడి అధికారపార్టీలో చీలికలు ఈయనకు కలిసొచ్చేలా కనిపిస్తున్నాయి. మరోవైపు ధర్మపురిలో అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గత ఎన్నికల్లో కేవలం 441ఓట్ల తేడాతోనే ఓటమిపాలయ్యారు. అక్కడ బీఆర్ఎస్ నుంచి కొప్పుల ఈశ్వర్‌కు 70579ఓట్లురాగా, లక్ష్మణ్‌కుమార్‌కు 70138ఓట్లు పోలయ్యాయి. కేవలం స్వల్ప ఓట్లతోనే రెండోస్థానంలో నిలిచిన ‘అడ్లూరి’ఈసారి గెలుపు ఖాయంగానే రంగంలోకి దిగారు.



ఈసారి ‘చింతకుంట’కు ‘విజయ’మే?

పెద్దపల్లి నియోజకవర్గం నుంచి 2009లో టీడీపీ అభ్యర్థిగా 64319 ఓట్లు సాధించి 23482 ఓట్ల మెజార్టీతో సమీప ప్రత్యర్థిపై గెలిచిన విజయరమణరావు తరువాత 2014 ఎన్నికల్లో స్వల్ప ఓట్లతేడాతోనే ఓటమిపాలయ్యారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిపై కూడా కేవలం 8466ఓట్ల తేడాతోనే ఆయన రెండోస్థానంలో నిలిచారు. ఏనాడూ నియోజకవర్గాన్ని వదిలివెళ్లని నేతగా అక్కడ ఏ సమస్య వచ్చినా జనం వెంట ఉంటూ అధికారపార్టీకి నిరసనగళాన్ని వినిపిస్తూ వచ్చారు. నిత్యం జనంలోనే తిరుగుతూ ఈసారి విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

మంథనిలో ఎదురే లేని ‘దుద్దిళ్ల’



మంథని నియోజకవర్గంలో 1983 నుంచి ‘దుద్దిళ్ల’ ఫ్యామిలీ నుంచే తండ్రీకొడుకులు ఎమ్మెలుగా ఎక్కువ కాలం పని చేశారు. 1983, 1985, 1989 ఎన్నికల్లో వరుసగా శ్రీధర్‌బాబు తండ్రి శ్రీపాదరావు గెలిచారు. రాష్ట్రంలో టీడీపీ హవా సాగిన రోజుల్లో 1994 ఎన్నికల్లో మాత్రం టీడీపీ నుంచి పోటీ చేసిన చందుపట్ల రామ్‌రెడ్డి గెలిచారు. 1999లో శ్రీపాదరావు మరణానంతరం ఆయన వారసుడి రంగంలోకి దిగిన ఆయన కుమారుడు శ్రీధర్‌బాబు 1999, 2004, 2009 ఎన్నికల్లో వరుసగా విజయం సాధించారు. ఆ తరువాత రాష్ట్ర ఏర్పడిన 2014 ఎన్నికల్లో బీఆర్ఎస్ హవా ఉన్న సమయంలో ఆ పార్టీ నుంచి పుట్టమధుకర్‌కు విజయం వరించింది. అయినప్పటికీ తరువాతి 2018 ఎన్నికల్లో మళ్లీ శ్రీధర్‌బాబుకే అక్కడి ప్రజలు పట్టం కట్టారు. ప్రస్తుతం మళ్లీ బరిలోకి దిగిన ఆయనకు ఎదురే లేదని చెప్పవచ్చు. సుదీర్ఘకాలం రాజకీయ అనుభవం ఉన్న ఫ్యామిలీ నుంచి ఆయన రావడం, నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పని చేసిన నేపథ్యంలో శ్రీధర్‌బాబుకు నియోజకవర్గంలో గట్టి పట్టే ఉంది. గ్రామస్థాయిలో అనుచరులు, కార్యకర్తలు బలం ఎక్కువగా ఉన్న ఆయనకు ఈసారి కూడా గెలుపు ఖాయమనే సంకేతాలే కనిపిస్తున్నాయి.

సుదీర్ఘ రాజకీయ అనుభవమున్న నేతగా జీవన్‌రెడ్డి

జగిత్యాల నియోజవకర్గం నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న తాటిపర్తి జీవన్‌రెడ్డికి సుదీర్ఘ రాజకీయ అనుభవమే ఉందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. 1983, 1989, 1996(ఉపఎన్నిక), 1999, 2004, 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన ఆయన మధ్యలో 1985, 1994, 2009, 2018 ఎన్నికల్లో మాత్రమే స్వల్ప ఓట్లతో రెండోస్థానంలో నిలిచారు. అక్కడ ప్రత్యర్థి ఎవరైనా అయితే గెలుపు, లేదంటే రెండోస్థానంలో నిలుస్తూ వచ్చిన జీవన్‌రెడ్డి ప్రస్తుత ఎన్నికల్లో మళ్లీ తన గెలుపును పరీక్షించుకుంటున్నారు. వయసుమీదపడ్డా.. యువకునిలా కాలినడకన గ్రామగ్రామాన, వాడవాడలా ప్రచారానికి తిరుగుతున్న ఆయనకు జనం నుంచి సానుకూలతే కనిపిస్తోంది. ఇందుకు ఈసారి ఆయన గెలుపు ఖాయమంటూ పలు సర్వే సంస్థలు వెల్లడించడమూ అద్దం పడుతోంది.

వేములవాడలో ‘ఆది’పై సానుభూతి

వేములవాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌పై జనంలో సానుభూతి ఓవైపు.. ప్రత్యర్థి నాన్‌లోక్ కావడం ఆయనకు కలిసొచ్చే అంశాలుగా కనిపిస్తున్నాయి. 2009 ఎన్నికల నుంచి(ఒక ఉప ఎన్నిక కలుపుకుని) ఆది శ్రీనివాస్ వరుసగా నాలుగుసార్లూ స్వల్ప ఓట్ల తేడాతోనే రెండోస్థానంలో నిలుస్తూ వచ్చారు. 2009లో టీడీపీ నుంచి పోటీ చేసిన చెన్నమనేని రమేష్ బాబుపై కేవలం 1821ఓట్ల తేడాతోనే ఓటమిపాలయ్యారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఉన్న సమయంలో వచ్చిన 2010 ఉప ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థిగా రెండో స్థానంలోనే నిలిచారు. 2014 ఎన్నికల్లో మాత్రం ఆయన బీజేపీ నుంచి పోటీకి దిగారు. అప్పుడు కాంగ్రెస్‌లోని కరీంనగర్‌జిల్లాకు చెందిన ఓ సీనియర్ నాయకుడితో పొసగకనే ఆయన అప్పుడు పార్టీ మారరని చర్చ సాగింది. అయినప్పటికీ బీజేపీ నుంచి పోటీ చేసినా మళ్లీ కేవలం 5268 ఓట్లతేడాతోనే ఓటమిపాలయ్యారు. ఆ తరువాత మళ్లీ సొంతగూడు కాంగ్రెస్‌లోకి వచ్చిన శ్రీనివాస్ 2018 ఎన్నికల్లోనూ చెన్నమనేనిపై 28వేల ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. ఇలా వరుసగా ఓటమిపాలవుతూ రెండో స్థానంలో నిలిచిన ఆది శ్రీనివాస్‌పై స్థానిక ఎమ్మెల్యే రమేష్‌బాబు దేశ పౌరసత్వంపైనా పోరాడారు. ఈ నేపథ్యంలో వేములవాడ సెగ్మెంట్ ప్రజల్లో ఆయనకు విపరీతమైన సానుభూతి ఉందనే చెప్పాలి. ప్రస్తుతం బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్న చలిమెడ లక్ష్మీనర్సింహారవు స్థానికేతరుడు కావడం ఆయనకు కలిసొచ్చే అంశం.

ఎన్నికలను పక్కా ప్రణాళికతో పారదర్శకంగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

నవతెలంగాణ - భగత్‌నగర్ :

తెలంగాణ అసెంబ్లీ సాధారణ ఎన్నికలను సరైన ప్రణాళికతో పారదర్శకంగా నిర్వహించి విజయంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులకు సూచించారు. శనివారం కరీంనగర్ కలెక్టరేట్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల ఎన్నికల, పోలీస్, రిటర్నింగ్ అధికారులతో రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంసిద్ధత, ఫామ్ -6,7,8, ఎలక్టోరోల్, జండర్ రేషియో, పోలింగ్ కేంద్రాలు, చెక్ పోస్టులు, ఇతర ఎన్నికల ఏర్పాట్ల నిర్వహణపై జిల్లాల వారిగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల్లో చేపట్టిన ఎన్నికల ఏర్పాట్ల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఈఓకు జిల్లా ఎన్నికల అధికారులు వివరించారు. అనంతరం సీఈఓ మాట్లాడుతూ జిల్లాలోని నియోజకవర్గాల వారిగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన వివరాలను రాజకీయ పార్టీల నుండి కూడా సలహాలను స్వీకరించి, క్షేత్రస్థాయిలో సమీక్షించుకోవాలని తెలిపారు. సీ-విజిల్ యాప్ గురించి స్వీప్ కార్యక్రమాల ద్వారా గ్రామస్థాయిలోని ప్రజల వరకు తీసుకువెళ్లి అవగాహన కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని, ఈ మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునేలా చూడాలన్నారు. సువిధా మొబైల్ యాప్, యూజర్ చార్జీల గురించి తెలియపరచాలని చెప్పారు. జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల నుండి తీసుకోవాల్సిన అనుమతులకు సంబంధించి రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై తీసుకునే చర్యలపై జాప్యం జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా, పకడ్బందీగా జరిగేలా చూడాలని, పట్టుబడిన వాటిని ఎన్నికల నియావళి మేరకు సీజ్ చేయాలని, ఎన్నికల సమయంలో సామాన్యులకు ఇబ్బందులు కలగకుండా పట్టుబడిన వాటిపై బృందాల ద్వారా సమక్షించుకుని త్వరగా చర్యలు తీసుకోవాలన్నారు. చెక్ పోస్టులలో విధులు నిర్వహించే సిబ్బంది హాజరు, పనితీరును సీసీ కెమరాల ద్వారా పర్యవేక్షించాలన్నారు. గతంలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదైన ప్రాంతాలపై జిల్లా ఎన్నికల అధికారులు దృష్టిసారించి పోలింగ్ శాతం పెంచే దిశగా కృషిచేయాలని సూచించారు. ప్రజలకు ఓటు ప్రాధాన్యతను గురించి వివరిస్తునే.. వికలాంగులు, 80 సంవత్సరాలు పైబడి పోలింగ్ కేంద్రానికి రాలేని వారికి కల్పిస్తున్న సౌకర్యాలను గురించి తెలియజేయాలన్నారు. ఎక్కువ మొత్తంలో, ఎక్కవసార్లు జరిగే బ్యాంకు లావాదేవిలపై దృష్టిసారించాలని, వివరాలను జిల్లా ఎన్నికల అధికారులకు బ్యాంకర్లు తెలియజేయకపోతే ఆ వివరాలు సీఈఓ కార్యాలయాలనికి పంపించాలన్నారు. నామినేషన్ల స్వీకరణ మొదలు కాబోతున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ రోజు మరింత కట్టుదిట్టంగా వ్యవహరించాలని, ఎన్నికల సామిగ్రి అప్పగింత, తరలింపులో సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, సీఈఓ కార్యాలయానికి ఎప్పటికప్పుడు నివేదికలను సమర్పించాలన్నారు. కార్యక్రమంలో అదనపు డీజీ సంజయ్ కుమార్ జైన్, డీఐజీ కె.రమేష్ నాయుడు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారులు ప్రఫుల్ దేశాయ్, యాస్మీన్ బాషా, ముజమ్మిల్ ఖాన్, భీమ్యానాయఖ్, రామగుండం సీపీ రెమా రాజేశ్వరి, ఎస్పీలు, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సమర శంఖం..

(మొదటిపేజీ తరువాయి)

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ :

కార్మిక క్షేత్రంలో యువకిశోరం ఎన్నికల రణక్షేత్రంకు సమర శంఖం పూరించాడు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు సిరిసిల్లకు వచ్చి బహిరంగ సభలో తారక రాముడిని గెలిపించాలని కోరాడు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కె.తారక రామారావు హాజరయ్యారు. ఇదే వేదికపై సిరిసిల్లా నుంచి నన్ను గెలిపించాలి వేములవాడ నుంచి లక్ష్మీనరసింహారావును గెలిపించాలని చెబుతూ తన ప్రచారాన్ని మంత్రి కేటీఆర్ మొదలు పెట్టాడని చెప్పుకోవచ్చు. అలాగే రెండు రోజుల కిందట సిరిసిల్లలో యువ సమ్మేళనంను మంత్రి కేటీఆర్ సిరిసిల్లలో ఏర్పాటు చేయగా భారీ సంఖ్యలో యువకులు తరలివచ్చారు. తనకు రాజకీయ జన్మనిచ్చిన సిరిసిల్ల గడ్డపై నుంచి చేసిన అభివృద్ధి పనులను చెబుతూనే రానున్న ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీలపై ‘రామ’ బాణాలను సంధించారు. సిరిసిల్ల నియోజకవర్గం నుంచి 2009నుంచి 2023వరకు మంత్రి కేటీఆర్ రాజకీయ ప్రయాణంపై ప్రత్యేక కథనం..

సిరిసిల్ల ప్రజలకు శిరస్సు వంచే తారక రాముడు

రాష్ట్రంలో డైనమిక్ రాజకీయ నేతగా పేరున్న తారక రాముడు తనకు రాజకీయ జన్మనిచ్చి ఓనమాలు దిద్దించి తన ఎదుగుదలకు సిరిసిల్ల ప్రజలు అండగా నిలిచారని ప్రతి సభలో ఆయన గుర్తుచేస్తూనే ఉంటారు. ఈసారి సిరిసిల్ల గడ్డపై నుంచి ఎన్నికల రణ నినాదాన్ని ఇచ్చారు. తొమ్మిది ఏళ్లలో జరిగిన అభివద్ధిని కొలమానంగా తీసుకుని సిరిసిల్లలో తనను గెలిపించాలని కోరుతున్నాడు. 2009లో ఎమ్మెల్యేగా ఎన్నికైన దగ్గర నుంచి రాజకీయంగా బుడిబుడి అడుగులతో ప్రారంభమైన ఆయన నడక ఇంతింతై వటుదింతైనట్టుగా అనూహ్యంగా ఎదిగిన అతని రాజకీయ పర్సనాలిటీ సిరిసిల్ల నియోజకవర్గ ప్రజల మదిలో గుర్తింపుగా మిగిలింది. అన్ని వేదికలపై నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ ప్రసంగాలలో ప్రత్యర్థి పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టిన, వారి వైఖరిని తూర్పార పట్టి... ఎన్నికల అంశాన్ని ఎన్నికల ప్రచారస్త్రాలను వదులుతున్నారు.

తన సొంత నియోజకవర్గ గడ్డపై నుంచి తాను చేసిన అభివద్ధి పనులను ప్రజల ముందు పెడుతూ రెండు జాతీయ పార్టీలను టార్గెట్ చేస్తూ సంధించిన ప్రశ్నలు పంచుల పేలడం ప్రజల నుంచి ఆ మేరకు స్పందన రావడం ఆసక్తిని కలిగించింది. తాను ప్రజలను నమ్ముకున్న... పైసలను నమ్ముకోలే అంటూ... సిరిసిల్ల ప్రజలపై తనకు ఉన్న ప్రగాఢ నమ్మకాన్ని వెలిబుచ్చడం ద్వారా తాను రానున్న ఎన్నికల్లో ఎలాంటి వ్యూహంతో ఉన్నానో తెలిపేటట్టు చేశారు. తన నమ్మకాన్ని ధైర్యాన్ని సిరిసిల్ల ప్రజలు గెలిపిస్తారని పైసలకు అమ్ముడుపోయే అంగడి సరుకు సిరిసిల్లలో లేదని చేసిన వ్యాఖ్యలు అతనిలోని ఆత్మవిశ్వాసాన్ని తేటతెల్లము చేసింది. ఇలా సిరిసిల్ల ప్రజల ఆశీర్వాదాలను రానున్న ఎన్నికలకు సంబంధించి తొలిసారిగా ప్రజల మధ్యన నిలుచుని అభ్యర్థించారు.

గెలుపు ధీమాలో కేటీఆర్

సిరిసిల్ల నియోజకవర్గం నుంచి వరుసగా గెలుస్తూ వస్తున్న కేటీఆర్ ఈ ఎన్నికల్లో కూడా గెలుస్తున్నాం అనే ధీమాను వ్యక్తం చేస్తున్నారు. నాయకుల బలంను ఆయన చూడటం లేదు ప్రజలు అభివృద్ధిని చూసి ఓటేస్తారని నన్ను గెలిపిస్తారని బహిరంగంగా చెప్పుకుంటూ వస్తున్నారు. ప్రత్యర్థులకు చెప్పుకోవడానికి ఏమీ లేదని నేను చేసిన అభివృద్ధి చెప్పుకోవడానికి ఉందని మంత్రి కేటీఆర్ అంటున్నారు. ఈ ఎన్నికల్లో చేసిన అభివృద్ధి చెబుతూ ప్రజల్లోకి వెళ్లి ఓటు అడుగుతానని ఆయన వేదికలపై పేర్కొంటున్నారు.

కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిన పార్టీకే ఓటు వేయాలి

- సింగరేణి మల్టీపుల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని:



కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి, మ్యానిఫెస్టోలో పెట్టిన పార్టీలకే సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఓటు వేయాలని టీఎన్టీయూసీ అనుబంధ తెలంగాణ సింగరేణి మల్టీపుల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ పెద్దపల్లి పార్లమెంటరీ అధ్యక్షుడు సల్ల రవీందర్, రాష్ట్ర నాయకులు కోటగిరి పాపయ్యలు పిలుపునిచ్చారు. గోదావరిఖని శారదానగర్ జోన్ కాంట్రాక్ట్ కార్మికులను కలిసి, వారి సమస్యలపై టీఎన్టీయూసీ ముద్రించిన కరపత్రాన్ని పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ జేబీసీసీ కార్మిక సంఘాలు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని, 2013లో జరిగిన కోలిండియా అగ్రిమెంట్లో కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని అగ్రిమెంట్ అయినప్పటికీ సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు అమలు కాకపోవడం చాలా దుర్మార్గమైన చర్యఅని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, శారదా, పాలరాణి, పద్మ, విజయ్ సూరిబాబు, కవిత, సమ్మయ్య, లక్ష్మణ్ తదితరులున్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు

నవతెలంగాణ-ముత్తారం:



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సైబర్ నేరాల పట్ల అవగాహన, అప్రమత్తత అవసరమని ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు అన్నారు. శనివారం ఎస్ఐ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ముత్తారం మండల కేంద్రంలోని కాసార్ల గడ్డ చౌరస్తా వద్ద ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ మధుసూదన్ రావు మాట్లాడుతూ బ్యాంకింగ్ వివరాలు కోసం అపరిచిత వ్యక్తులు ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్‌పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించవద్దని అన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు.ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అశోక్, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరం

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్



మాట్లాడుతున్న జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి

నవతెలంగాణ-గోదావరిఖని:

లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని, దీనికి 3 సంవత్సరాల జైలు శిక్ష, 50 వేల రూపాయల ఫైన్ వేయడం జరుగు తుందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రామగుండం మున్సిల్ సమావేశ మందిరంలో డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించగా, అడ్డగుంటపల్లి, లక్ష్మీపూర్, 5ఇంక్లైన్, జనగాం, అల్లూరు, రామగుండం, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బసంతనగర్, అంతర్గాం, పుట్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పి.కపబాయి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్.రాజమౌళి, డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లో ఉద్యోగ నోటిఫికేషన్లు

▸ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

నవతెలంగాణ-గోదావరిఖని:

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లో ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. పుట్నూర్ గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో 50 మంది కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదువుకొని ఉద్యోగాల కోసం పరీక్షలు రాస్తే పేపర్ లీకేజీలు, ఉద్యోగాలు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

పాలకుర్తి మండలం వేంనూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు, కో-ఆర్డినేటర్



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మక్కాన్‌సింగ్

గాదె సుధాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రామగుండం నియోజకవర్గ అభ్యర్థి మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని శనివారం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని, ప్రతి ఒక్కరు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పెంద్యాల మహేష్, కోఆర్డినేటర్ గాదె సుధాకర్, శ్రీనివాస్, దొరిశెట్టి శ్యామ్, లగిశెట్టి సాగర్‌లు పాల్గొన్నారు.

గడప గడపకు మాజీ ఎమ్మెల్యే సోమారపు ప్రచారం

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:

స్థానిక మల్కాపురం, శాలపల్లి, జంగాలపల్లిలో రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ శనివారం గడప గడపకు ప్రచారం నిర్వహించారు. తాను గెలిచాక ప్రజల నుంచి తన దృష్టికి వచ్చిన సమస్యలను తీరుస్తానని, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు, అలాగే 24 గంటల మంచినీటి సౌకర్యం, మెరుగైన పారిశుధ్యం కల్పిస్తానని తెలిపారు. తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్నపుడు ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అన్నారు. కార్యక్రమంలో సోమారపు లావణ్య అరుణ్ కుమార్, రాజమణి, కుసుమ, సత్య



మాట్లాడుతున్న సోమారపు సత్యనారాయణ

ప్రకాష్ పుష్ప, కిషన్ రావు, మామిడాల చంద్రయ్య, భరత్, వడ్లూరి రవి, మంచుకట్ల బిక్షపతి, పిడుగు కష్ణ, సుభాష్, డేవిడ్, చంద్రశేఖర్, కిషోర్, సురేందర్ తదితరులున్నారు.

ఆర్జీ-2లో ఘనంగా 54వ వార్షిక భద్రత పక్షోత్సవాలు

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ:

సింగరేణి స్థాయి 54వ వార్షిక భద్రత పక్షోత్సవాలు వకీల్‌పల్లి నందు ఘనంగా నిర్వహించారు.ఈ భద్రత పక్షోత్సవాలకు ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.విసూర్యనారాయణ, ఆర్జీ రీజియన్ జీఎం రక్షణ ఎస్. సాంబయ్య,భద్రత కమిటీ కన్వీనర్, ఎస్‌వోటు డైరెక్టర్ ఆపరేషన్స్ డి.లలిత్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డి.లలిత్ కుమార్ మాట్లాడుతూ భూగర్భ గనులలో వకీల్ పల్లి గనికి 100 శాతం బొగ్గు ఉత్పత్తి సాధిస్తున్న గనిగా మంచి గుర్తింపు ఉందన్నారు. నిర్లక్ష్యంతో పనిచేస్తే ప్రమాదాలు జరుగుతాయని, రక్షణ నియమాలను పాటిస్తూ జీరో ప్రమాదాల లక్ష్యంగా అధికారుల సూచనల మేరకు సమిష్టి కృషితో పని చేయాలని అన్నారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి సూర్యనారాయణ మాట్లాడుతూ కొత్తగా కంపెనీలోకి వస్తున్న యువ సూత్రాలపైన అవగాహన పెంచాల్సిన బాధ్యత సీనియర్ ఉద్యోగులు,సూపర్ వైజర్స్‌పైన



బహుమతి అందుకుంటున్న వకీల్ పల్లి గని ఉద్యోగులు

ఉంటుందని అన్నారు. అలాగే పనిలో నైపుణ్యం కనబరచిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గని ప్రాజెక్ట్ అధికారి కె.శ్రీనివాస్ రెడ్డి, భద్రత కమిటీ సభ్యులు బి.శ్రీనివాస్ రావ్ ఏజీఎం (ఎంపీ) కార్పొరేట్, ఏం.రామకృష్ణ ఎస్ఇ (ఇ&ఎం) ఓసీపీలు కార్పొరేట్. ఎస్.సదానందం డీవైజీఎం(సర్వే) కేజీఎం ఏరియా అబ్దుల్ నబీ సీనియర్ సర్వే అధికారి,ఆర్జీ-3. కె.అమర్నాథ్ రెడ్డిలు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్‌పై రైతులకు శిక్షణ

నవతెలంగాణ -సుల్తానాబాద్ రూరల్(ఎలిగేడు)



రైతులకు వివరిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి

ఎలిగేడు మండ లంలోని సుల్తాన్పూర్ గ్రామంలో గల రైతువేదిక లో ఆయిల్ పామ్ పంటపై రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి ముఖ్య అతిథిగా ఆయిల్ ఫామ్ పంట వేయడం వలన కలిగే లాభాల గురించి రైతులకు వివరించారు. ఒక ఎకరానికి కావలసిన 57 మొక్కలకు సబ్సిడీ మినహాయించి రైతులు 1140 మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది అని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంట నాటిన మూడో సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమై, 5 నుంచి 6 సంవత్సరాల తర్వాత గరిష్ట దిగుబడి 14-18 టన్నుల వరకు వస్తుందని అన్నారు. సబ్సిడీ లేకుండా ఆయిల్ ఫామ్ పంట వేసుకుంటే ఎకరానికి 1,20,000 ఖర్చు వస్తుంది. కావున రైతులు ఆలోచించి ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి యం. ఉమాపతి, ఏఈవో గణేష్, ఫీల్డ్ ఆఫీసర్ అభిలాష్, రైతులు పాల్గొన్నారు.

వాల్మీకి జయంతి వేడుకలు

నవతెలంగాణ- సుల్తానాబాద్ రూరల్(ఎలిగేడు)



ఎలిగేడు మండల కేంద్రంలోని వాల్మీకి బోయ కమ్యూనిటీ హాల్లో శ్రీ మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను ఘనంగా గ్రామ కమిటీ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా వాల్మీకి బోయ సంఘం అధ్యక్షుడు గుడుగుల మహేందర్ మాట్లాడుతూ వాల్మీకి జయంతి ఉత్సవాన్ని ఇంత ఘనంగా నిర్వహించి నందుకు గ్రామ కమిటీని ధన్యవాదాలు తెలియజే శారు. ఈ దేశంలో కులవృత్తి లేని కులం అంటూ ఉంటే ఆది మా వాల్మీకి కులమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు వాల్మీకి బోయ సంఘం అధ్యక్షుడు ముతికేల మల్లేశం ఉపాధ్యక్షులు బలంతుల ఎల్లయ్య,భోగి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి భోగి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

కాల్వ శ్రీరాంపూర్ రూట్లో నైట్ ఆల్

బస్సును పునరుద్ధరించాలి

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:

గత కొన్ని రోజుల నుంచి పెద్దపల్లి జిల్లా కేంద్రం నుంచి హనుమంతుని పేట, రాంపల్లి, మారేడుకొండ, వెన్నంపల్లి, మంగపేట, కునారం, మీదుగా నైట్ ఆల్ బస్సును రద్దు చేయడం జరిగిందని, దీనిని మళ్లీ పునరుద్ధరించాలని గోదావరిఖని డిపో మేనేజర్‌కు పీడీఎస్‌యూ జిల్లా సెక్రెటరీ ఈర్ల రామచందర్ శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ రూట్లో వివిధ గ్రామాల నుంచి జిల్లా కేంద్రానికి వచ్చి పని చేసుకునే వారు ఎక్కువగా ఉన్నందున తిరుగు ప్రయాణంలో బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

కాంగ్రెస్‌ను మళ్లీ గెలిపిస్తే జాఫర్ జమానా పునరావృతం

• కార్మిక హక్కులను కాలరాసింది టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలే • రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:

గోదావరిఖనిలో జాఫర్ జమానాను ప్రోత్సహించింది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్‌ని గెలిపిస్తే జాఫర్ జమానా మళ్లీ పునరావృతమవుతుందని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. సింగరేణి ఆర్జీ-1 పరిధి జీడీకే 11వ గనిపై శనివారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. 55 సంవత్సరాల పాటు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బోఫోర్స్ కుంభకో ణాలు, అవినీతి-అక్రమాలు, గూండా గిరి, రౌడీయిజమే రాజ్యమే లాయని అన్నారు. ఆనాడు చంద్రబాబు నాయుడు కార్మికుల ఉద్యోగాలను ఊడగొట్టి, కార్మిక హక్కులను కాలరాసి రోడ్డు మీద పడేస్తే,వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గోల్డెన్ షేక్‌హ్యాండ్ పేరిట కార్మికులకు తీరని అన్యాయం చేశారన్నారు. వాళ్లు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను కారుణ్య నియామకాల పేరుతో పునరుద్ధరించి, ఛిద్రమైన కార్మిక కుటుంబాలను కాపాడిన మహా నాయకుడు కేసీఆర్ అని అన్నారు. వారసత్వ ఉద్యోగాలు పొందిన వారు కేసీఆర్‌కి కృతజ్ఞతగా కారు గుర్తుపై ఓటు వేసి హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేయాలన్నారు. తాను ఎమ్మెల్యేగా దాదాపు నాలుగున్నర సంవత్సరాల కాలంలో 350 కోట్లతో నియోజక వర్గాన్ని అభివృద్ధి చేశానన్నారు.కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, టీబీజీకేఎస్, బీఆర్ఎస్ నాయకులు నాయిని శంకర్, గంద్ర దామోదర్ రావు,



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

మాదాసు రామ్మూర్తి, జాహిద్ పాషా, వడ్డేపల్లి శంకర్, కనకం శ్యామ్‌సన్, మూల విజయారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ
4
కరీంనగర్
ఆదివారం | అక్టోబర్ 29, 2023 | www.navatelangana.com

తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ ఉద్యోగులు కీలకం

మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ - కరీంనగర్



మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ ఉద్యోగులు కీలకంగా వ్యవహరించారని రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. నగరంలోని ఆర్టీసీ వర్క్‌షాప్ ప్రాంతంలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో మండుటెండల్లో మత్తడి దూకే స్థాయికి చేరుకున్నామని అన్నారు. గతంలో నీటి సమస్యలతో బిందెలతో కొట్టుకునే పరిస్థితులుండేవని గుర్తు చేశారు. పది సంవత్సరాలుగా అభివృద్ధి కొనసాగుతుందన్నారు. ఆంధ్ర నేతలకు తెలంగాణాలో ఏం పని అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణను నాశనం చేస్తాయని.. తద్వారా 50ఏండ్లు వెనక్కి వెళ్లే పరిస్థితులు వస్తాయని తెలిపారు. కర్నాటక ప్రభుత్వాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ హయాంలో విద్యుత్ సమస్యలు తలెత్తాయని చెప్పారు. ఓటర్లు ఆచితూచి జాగ్రత్తగా ఓటు వేయాలని సూచించారు. భవిష్యత్తు తరానికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ సునీల్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్‌గౌడ్, ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమల్ నగర్ కాలనీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం :

బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కరీంనగర్ జీవన ప్రమాణాలు పెరిగాయని రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. నగరంలోని తిరుమల్ నగర్ కాలనీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటుచేశారు. మంత్రి హాజరు కాగా మాజీ కార్పొరేటర్ నలువాల రవీందర్ పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో స్టేట్ సివిల్ సప్లై చైర్మెన్ రవీందర్ సింగ్, నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మానకొండూర్ నియోజకవర్గంలో బీజేపీకి భారీ షాక్

గులాబీ గూటికి గడ్డం నాగరాజు, దరువు ఎల్లన్న





నవతెలంగాణ - తిమ్మాపూర్ : మానకొండూర్ నియోజకవర్గంలో బీజేపీకి భారీ షాక్ తగిలింది. బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి గడ్డం నాగరాజు, ఓయూ తెలంగాణ ఉద్యమకారుడు, బీజేపీ మానకొండూర్ టికెట్ ఆశించి మంగిపేట దరువు ఎల్లన్న కమలాన్ని వీడి కారెక్కనున్నారు. గతంలో రెండుసార్లు మానకొండూర్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన నాగరాజుకు ఈసారి టికెట్ రాకపోవడంతో తీవ్ర నిరాశకు లోనయ్యారు. 30ఏండ్లుగా పార్టీ పటిష్టత కోసం కష్టం పడిన తనను కాదని కొత్తగా చేరిన ఓ వ్యక్తికి టికెట్ కేటాయించడం పట్ల గడ్డం నాగరాజు గులాబీ గూటికి చేరాలని నిర్ణయించుకున్నారు. రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మెన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణారావు శనివారం ఉదయం నాగరాజు, దరువు ఎల్లన్న ను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. త్వరలో భారీ సంఖ్యలో తమ అనుచరులతో పాటు కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు.

కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దు

చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

నవతెలంగాణ - గంగాధర



కాంగ్రెస్, బీజేపీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని బీఆర్ఎస్ అభ్యర్థి, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కోరారు. గంగాధర మండలం కొట్టి, నర్సింహులపల్లి, సర్వారెడ్డిపల్లి, ముప్పిడినర్సయ్యపల్లి గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటా తిరిగి ఓటర్లను ఓట్లు అభ్యర్థించగా, ప్రధాన కూడళ్లలో నిర్వహించిన బహిరంగ సభల్లో మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్, సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమాన్ని కాంక్షించే బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్‌ను మరోసారి అధికారంలోకి తేవాలని, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య కళాశాల విద్యార్థినికి నేషనల్ ఇన్‌స్పైర్ స్కాలర్‌షిప్

నవతెలంగాణ - చొప్పదండి



విద్యార్థిని శ్రీనిజను సన్మానిస్తున్న శ్రీ చైతన్య కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్

చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య కళాశాలలో చదివిన విద్యార్థిని గోస్కుల శ్రీనిజ నేషనల్ ఇన్‌స్పైర్ స్కాలర్‌షిప్‌నకు ఎంపికైనట్టుగా శనివారం కళాశాల కరెస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్‌రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్‌లో మార్కుల ఆధారంగా నేషనల్ స్కాలర్‌షిప్‌నకు ఎంపిక కావడం హర్షణీయమన్నారు. విద్యార్థినికి ఐదు సంవత్సరాల పాటు సంవత్సరానికి 80వేలు పొందుతారని తెలిపారు. ఈ విద్యార్థినితో పాటు ఎంపీసీ, ఎంహెచ్ఆర్డీ స్కాలర్‌షిప్‌నకు కె.సహన, సీహెచ్.ప్రవళిక, ఎస్.నమితశ్రీ, జి.సుప్రియ, ఎ.ప్రవళిక, ఎస్.చరణ్ ఎంపిక కాగా, ఈ విద్యార్థులకు ప్రతి సంవత్సరానికి పదివేల రూపాయలు ఐదు సంవత్సరాల పాటు పొందుతారని తెలిపారు. విద్యార్థిని శ్రీనిజను కరస్పాండెంట్ అమరిశెట్టి రత్నాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ ఘనంగా సన్మానించారు. మిగతా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ వెంగళ హరిప్రసాద్, అధ్యాపకులు జగన్, ఆంజనేయులు, మౌనిక, స్వప్న, అనూష, రేఖ, రాజేశం, చారి, గంగాధర్ పాల్గొన్నారు.

ప్రచారాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్‌బాబు

నవతెలంగాణ - హుజురాబాద్



కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గ అభ్యర్థి వొడితల ప్రణవ్‌బాబు శనివారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఉదయాన్నే హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్‌తో పరిచయం చేసుకొని ప్రచారాన్ని మొదలుపెట్టారు. వారితో మాటా మంతి కలిపి రాబోయే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా తన తాతయ్య సింగపూర్ రాజేశ్వరరావు చేసిన పనులను, ఓటర్లతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. యువకుడినైనా తనకు మద్దతు ఇస్తే అభివృద్ధి చేసి చూపెడతానని అన్నారు. యువత తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. పలువురు వాకర్స్ ఆయన్ని అచ్చం తాత రాజేశ్వరరావులా ఉన్నారని చెప్పారు. ఆయన బాటలోనే తాను నడుస్తానని.. అందరికీ అందుబాటులో ఉంటానని వివరించారు. ఈ సందర్భంగా వాకర్స్‌తో కలిసి తాను కూడా గ్రౌండ్లో వాకింగ్ చేశారు. అనంతరం పలు టీ దుకాణాలు, కిరాణా షాపులకు వెళ్లి ప్రచారం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు, కొలిపాక సారయ్య, తాళ్లపల్లి రమేష్‌గౌడ్, కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పద్మశాలి జాగృతి సమితి సమావేశం

నవతెలంగాణ - చొప్పదండి : చొప్పదండి పట్టణంలో శనివారం పద్మశాలి జాగృతి సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి జాగృతి సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండ గంగయ్య మాట్లాడుతూ బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని బీజేపీ ప్రకటించడం హర్షణీయమని, అదేవిధంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కూడా తమ వైఖరిని స్పష్టం చేయాలన్నారు. మంత్రివర్గంలో బీసీలకు 50 శాతం పదవులు కేటాయించాలన్నారు. అన్ని పార్టీలు బీసీలకు ఏం చేస్తారో మేనిఫెస్టోలో స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటస్వామి, మారంపల్లి నాగభూషణం, సిరిపురం భాస్కర్, దూస కైలాసపతి, సిరిపురం శ్రీనివాస్, అనుమల్ల అంజనేయులు పాల్గొన్నారు.

వొడితల ప్రణవ్‌ను కలిసిన నాయకులు



నవతెలంగాణ - జమ్మికుంట : కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్‌ను శనివారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలం అందరం కలిసి కట్టుగా కృషి చేస్తామని ప్రణవ్‌కు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గెటి శంకర్, రమేష్ సదానందం, అశోక్, ఫయాజ్, లక్కీ, రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలి

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్



విద్యార్థిని అభినందిస్తున్న నరేందర్‌రెడ్డి

విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పట్ల అవగాహన కల్పించాలని, అందులో పాల్గొనేలా ప్రోత్సహించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థిని రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రత్యేక అభినందన సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడల్లో లభించే లాభాలు మరే ఇతర అంశాల్లో సాధ్యం కాదని చెప్పారు. ప్రాథమికంగా విద్యార్థులకు పాఠశాలలో ఎంపిక పరీక్ష నిర్వహిస్తామని, అందులో ప్రతిభను కనబరచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని చెప్పారు. ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని క్రీడా పాఠశాలలో కరీంనగర్ ఎస్ఎఫ్ నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో పాఠశాలకు చెందిన జె.శ్రీజ అండర్-17 బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడమే కాకుండా త్వరలో మెదక్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. అనంతరం విజేతకు పుష్పగుచ్ఛంతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేసి, రాష్ట్ర స్థాయిలోనూ ఘన విజయం సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జమ్మికుంట పట్టణ కమిటీ నియామకం



నవతెలంగాణ - జమ్మికుంట : కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ కమిటీ సభ్యులను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు కవ్వంపెల్లి సత్యనారాయణ ఆమోదం మేరకు శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ఉపాధ్యక్షుడిగా పోతుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు రాజమౌళి, ముఖ్య సలహాదారులుగా పందిళ్ల శంకర్, కార్యదర్శులుగా గుర్రపు మురళి, ఎండి.సలీం, సహాయ కార్యదర్శిగా లింగంపల్లి లింగారావును నియమించారు. పట్టణ అధ్యక్షుడు కసుబోసుల వెంకన్న నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీ సభ్యులు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల అధ్యక్షులతో ప్రతి ఇంటి గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ 6గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు గొట్టె ప్రభుదాసు, నాయకులు చిన్నింటి నాగేంద్ర, గడ్డం రమేష్, మొలుగూరి సమ్మయ్య, గుల్లి సమ్మయ్య, ఆకినపెల్లి మహేందర్, జక్కె లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

'మండలాన్ని ఏం అభివృద్ధి చేశారో చెప్పి ఓట్లు అడగండి'

నవతెలంగాణ - ఇల్లందకుంట



కొత్తగా ఏర్పాటయిన ఇల్లందకుంట మండలాన్ని అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఏం అభివృద్ధి చేసిందో ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఇల్లందకుంట మండలం ఏర్పాటైనప్పటినుండి ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయన్నారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాల మధ్యలో ఉన్న ఇల్లందకుంట మండలానికి రవాణా సౌకర్యం ఉన్నా ప్రజలకు నిల్వ నీడ లేదని వాపోయారు.

శిలాఫలకం ధ్వంసం చేసిన దుండగులు

నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు శిలాఫలకం ధ్వంసం చేశారు. గత పాలకవర్గం, మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నేరెళ్ల లక్ష్మీశ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద చెరువులో చేపట్టిన మిషన్ కాకతీయ పనుల సందర్భంగా సంబంధిత ప్రభుత్వ అధికారులు ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో ప్రశాంతంగా ఉన్న గ్రామంలో ఒక్కసారిగా గందరగోళ పరిస్థితి ఏర్పడింది. శిలాఫలకం ధ్వంసం చేసిన వ్యక్తులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కోరుతున్నారు.

సాగర్‌జీ ప్రయత్నాలు ఫలించేనా?

- తనయుడి టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు
- కేంద్ర నాయకులను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు







నవతెలంగాణ - వేములవాడ

తనయుడి రాజకీయ భవిష్యత్తు కోసం సీనియర్ నాయకులు కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి, మాజీ మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్‌రావు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నెల చివరన బీజేపీ రెండవ ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితా విడుదల చేయనుంది. వచ్చే లిస్టులో తనయుడు వికాస్ పేరు వచ్చేలా కేంద్ర నాయకులు రాష్ట్ర బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జి ప్రకాష్ జవదేకర్, సునీల్ బన్సల్ చుట్టూ తిరుగుతూ మంతనాలు చేస్తున్నారు. కాగా బీజేపీలోనూ కుటుంబ వారసత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారనే చర్చ జరుగుతోంది.

అక్కడలా.. ఇక్కడిలా..?

కేంద్ర నాయకత్వమేమో బీజేపీలో కుటుంబ వారసత్వ రాజకీయాలకు తావు ఉండదని, కేంద్ర నాయకత్వం ఇతర పార్టీల నాయకులపై విమర్శలు చేస్తారు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీలో వారసత్వ రాజకీయానికి వేములవాడ టికెట్ వేదిక కాబోతుందా..? అనే చర్చ వేములవాడలో తీవ్రస్థాయిలో చర్చ జరుగుతుంది.

అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్‌పై వారసత్వ కల్చర్‌ని విమర్శించే బీజేపీ నేడు ఆ కల్చర్ కే మార్గదర్శకాలు రచిస్తుందా..!? ఇప్పటికే విద్యాసాగర్ రావు అనుచరవర్గం బీజేపీలో కొంత కాలం కిందట పార్టీలో చేరిన ఇద్దరు నాయకులు వ్యక్తిగత ఇమేజ్ పెంచుకోడానికి మీడియాలో, సోషల్ మీడియాలో పార్టీ నిర్ణయానికి విరుద్ధంగా వ్యక్తిగత విషయాలను ప్రస్తావిస్తూ మాట్లాడుతున్నారని, పార్టీ క్రమశిక్షణలో పనిచేయకుండా పార్టీ ఎదుగుదలకుగాని ప్రజా సమస్యలపైగాని కార్యకర్తలకు భరోసా లేకుండా వ్యక్తిగత ఇమేజ్ పెంచుకోవడానికి మాత్రమే పాకులాడుతున్నారని విమర్శిస్తున్నారు.

మొదటి నుండి ఎర్రం మహేష్, తుల ఉమా, చిన్నమనేని వికాస్ రావు బిజెపి టికెట్ ఆశిస్తున్నారు. కానీ వీరిలో ఇద్దరు మాత్రం తీవ్రస్థాయిలో పోటీ పడుతున్నవారు. తుల ఉమా బీసీ సామాజిక తరగతి చెందిన మహిళ, సీహెచ్ వికాస్ వెల్మ సామాజిక తరగతి చెందిన వ్యక్తి. ఈ ఇద్దరు టికెట్ నాకంటే నాకు అని వేములవాడలో ప్రచారం చేసుకుంటున్నారు. వికాస్ గత నాలుగు సంవత్సరాలుగా వేములవాడ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ప్రతిమ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాల ద్వారా సేవలందించారు. కానీ ఎక్కడ కూడా బీజేపీ తరఫున ఎన్నికల బరిలో ఉంటానని చెప్పలేదు. ఈ మధ్యనే హైదరాబాదులోని బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్ సమక్షంలో పార్టీలో చేరికయ్యారు. అప్పటినుండి బిజెపి పార్టీ పక్షాన ఎన్నికల రణరంగంలో ఉండబోతుందని తెరపైకి వచ్చారు. గతంలో తుల ఉమా బిఆర్ఎస్ పార్టీ నుండి టికెట్ ఆశించింది, ఆశ నిరాశ కావడంతో ఈటల రాజేందర్‌తో కలిసి బీజేపీలో చేరిన అప్పటినుండి వేములవాడ టికెట్ ఆశిస్తున్నారు. వికాస్ అనుకూలంగా టికెట్ వచ్చేలా కార్యకర్తల అభిప్రాయాల మేరకు వేములవాడ నియోజకవర్గ అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మీడియా సమావేశం నిర్వహించి పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, జాతీయ నాయకత్వానికి వేములవాడ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ చెన్నమనేని వికాస్ కి కేటాయించాలని ఏకవాక్య తీర్మానం చేశారు. జాతీయ నాయకుల ఏమో బీజేపీలో వారసత్వ రాజకీయాలకు చోటు ఉండదని అంటారు.. సాగర్‌జి ప్రయత్నాలు ఫలించేనా.. వారసుడికి టికెట్ సాధించేనా..? కొన్ని సంవత్సరాలుగా వేములవాడ టికెట్ ఆశిస్తూ వస్తున్న బీసీ అభ్యర్థి తుల ఉమకు టికెట్ కేటాయిస్తారా..? ఎవరికి ప్రాధాన్యత కల్పిస్తారు..? ఎవరికి కేటాయిస్తారో.. వేచి చూడాల్సిందే.

హమాలీల సంక్షేమానికి పాటుపడే వారికే మద్దతు

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి డిమాండ్



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

సీఐటీయూ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సర్దాపూర్‌లోని వ్యవసాయ మార్కెట్ గోడౌన్లలో పనిచేస్తున్న హమాలీ కార్మికులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి హాజరై మాట్లాడారు. పదేండ్ల నుంచి అధికారంలో ఉన్న బీఆర్ఎస్ హమాలీ కార్మికుల సంక్షేమానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, కూలి రేట్లు పెంచాలని అనేకసార్లు ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఏ పార్టీ కూడా హమాలీ కార్మికుల సంక్షేమానికి సంబంధించిన డిమాండ్లను నెరవేరుస్తామని ప్రకటించలేదన్నారు. హమాలి కార్మికుల సంక్షేమం కోసం పాటుపడే వారికే రాబోయే ఎన్నికల్లో హమాలీ కార్మికుల మద్దతు ఉంటుందని స్పష్టంచేశారు. ఈ సమావేశంలో పెరుమండ్ల వేణు, రేగుల నర్సయ్య, లక్ష్మీనర్సు రాజు, శంకర్, కనకయ్య, రాజనర్సు, తిరుపతి, రవి, బాబు, మహేష్, భరత్, శేఖర్, వినయ్, రఫిక్, దేవరాజు పాల్గొన్నారు.

బీఎస్పీ బహిరంగ సభ పోస్టర ఆవిష్కరణ



నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : బీఎస్పీ ఆధ్వర్యంలో నవంబర్ 1న సిరిసిల్ల జూనియర్ కాలేజ్ మైదానంలో జరిగే సిరిసిల్ల సింహగర్జన బహిరంగ సభ గోడపత్రికల్ని శనివారం ప్రెస్ క్లబ్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంకని భాను మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి నుండి నేటి వరకు సిరిసిల్ల నియోజకవర్గం అగ్రవర్ణాల రాజకీయ కేంద్రమైందని, కేవలం రెండు కుటుంబాల చేతిలో ఆరు దశాబ్దాల పాటు పరిపాలించబడిందన్నారు. సిరిసిల్ల అంటే ఒకే కులానికి రాజకీయ క్షేత్రంగా మార్చిన వారికి రానున్న ఎన్నికల్లో తగిన విధమైన బుద్ధి చెప్పాలంటే బహుజనలందరూ ఏకమై బీసీ అభ్యర్థి, న్యాయవాది పిట్టల భూమేష్ ముదిరాజ్ ఓటు వేయాలని అభ్యర్థించారు. నవంబర్ 1సిరిసిల్లా జూనియర్ కళాశాల మైదానంలో బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. సిరిసిల్ల అభ్యర్థి పిట్టల భూమేష్, సిరిసిల్ల నియోజకవర్గం అధ్యక్షుడు లింగంపల్లి మధూకర్, పడిగెబామన్నగారి పెద్దన్నదివ్య భారతి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలిస్తేనే ప్రజలకు లాభం



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండలంలోని దుమాల గ్రామంలో పార్టీలో చేరిన కార్యకర్తలను ఉద్దేశించి కెకె మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ గెలిస్తే ఊరు బాగపడుతుందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల కృష్ణ ఆధ్వర్యంలో రజక సంఘం సభ్యులు, మహిళలు, గ్రామ యువకులు పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ప్రజలలో అనుహ్యామైన స్పందన చూస్తుంటే సిరిసిల్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహలక్ష్మి పథకం, 500 రూపాయలకే సిలిండర్ పట్ల మహిళలు సంతోషపడుతున్నారన్నారు. మండల కేంద్రంలో బింగి మల్లేశం ఆధ్వర్యంలో 20 మంది కురమ సోదరులు పోర్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో దుమాల రజక సంఘం అధ్యక్షులు బోనాల రవి, నాయకులు మొగుళ్ల మధు, అనవేని రవి, సతీష్, సత్తయ్య, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి లింగంగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, గంట బుచ్చగౌడ్, అంజాగౌడ్, చెన్ని బాబు, రాజు నాయక్, సూడిద రాజేందర్‌లు పాల్గొన్నారు.


యువ సమ్మేళనాలు నిర్వహించడం సిగ్గుచేటు

సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి



నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : యువ సమ్మేళనాలు నిర్వహించడం సిగ్గుచేటు అని సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి అన్నారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి పంతం రవి మాట్లడారు. కేటీఆర్ సిరిసిల్లలో యువ సమ్మేళనం నిర్వహించడం చూస్తూ ఉంటే నవ్విపోదురు కదా నాకేటి సిగ్గు అన్న విధంగా ఉందన్నారు. నిరుద్యోగులు, ఉద్యోగాలు రాక కుటుంబాలకు భారం కాకూడదని ఆత్మహత్యలు చేసుకుంటుంటే బీఆర్ఎస్ నాయకులు యువతను ఓటు బ్యాంకుగా చూస్తున్నారు తప్ప వారి జీవితానికి భద్రత కల్పించే విధంగా చర్యలు చేపట్టడంలేదన్నారు. ఈ మధ్యకాలంలోనే మంత్రి కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలోని గత ఆరు మాసాల క్రితం బి వై నగర్ లో చిటికెన నవీన్ అనే నిరుద్యోగిఆత్మహత్య చేసుకుంటే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తానని చెప్పి ఆరు మాసాలైనా ఇవ్వలేదన్నారు. మొన్నటికి మొన్న ప్రవళిక అనే యువతి ఆత్మహత్య చేసుకుంటే వారి కుటుంబాన్ని కూడా మభ్యపెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఈ విషయాన్ని సిరిసిల్ల నియోజకవర్గ యువత గమనించాలని పంతం రవి విజ్ఞప్తి చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ సిరిసిల్లను అన్ని రకాల అభివృద్ధి చేశారని చెప్పాడని, కానీ ఆ అభివద్ధి అనేది మేడిపండు చందంగా ఉందన్నారు. కేటీఆర్ ఇక్కడి నుండి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతనే సుమారు 2000 మందికి ఉపాధి చూపించే స్పిన్ని మిల్లు తరలిపోయిందన్నారు. కార్మికులఆకలి చావులు ఆత్మహత్యల పునాదులపై నిర్మించుకోబడ్డ టెక్స్టైల్ పార్క్‌లోని సుమారు 100పవర్‌లూం పరిశ్రమలు మూతపడ్డాయని తెలిపారు. సిరిసిల్లలోని పవర్ లూమ్ పరిశ్రమకు తల్లిలా ఉండే కాటన్ పరిశ్రమ పూర్తిగా తుడుచుకుపెట్టుక పోయిందన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



నవతెలంగాణ - ఇల్లంతకుంట

మండలంలోని పొత్తూర్, తిప్పాపూర్ వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్‌లను శుక్ర వారం రాత్రి పట్టుకున్నట్లు ఎస్సై డి.సుధాకర్ తెలిపారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ల యజమానులు తోడేటి సతీష్, బత్తిని శ్రవణ్‌లపై కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేశామన్నారు. అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అక్రమ ఇసుక రవాణా సమాచారం సేకరించిన సిబ్బంది మోతిరాం, సత్యనారాయణ, భూమయ్య, శ్రీకాంత్, శ్రీనివాస్‌లను ఎస్ఐ అభినందించారు.

ఉన్న సాంచాలు అమ్ముకున్నాం..

- కేటీఆర్ పద్మశాలీలకు చేసిందేమీ లేదు
- జిల్లా పద్మశాలి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కొండ ప్రతాప్
- పద్మశాలీలనే ఎమ్మెల్యేగా ఎన్నుకుంటామని హెచ్చరిక



సిరిసిల్లలో మాట్లాడుతున్న పద్మశాలి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

బతుకమ్మ చీరల తయారీతో సిరిసిల్ల పద్మశాలి బతకటం లేదని, మంత్రి కేటీఆర్ పద్మశాలి సామాజిక వర్గానికి చేసిందేమీ లేదని జిల్లా పద్మశాలి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కొండ ప్రతాప్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆసాములతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో సాంచాలపై కాటన్, పాలిస్టర్ వస్త్రాలు నడిచినప్పుడు కొత్త సాంచాలు తెచ్చుకొని ఉపాధి పొందే వాళ్ళమని, బతుకమ్మ చీరలలో పదిమంది ఆసాములు మాత్రమే బాగుపడ్డరన్నారు. ప్రస్తుతం ఐదు నుంచి ఆరు వందల మంది ఆసాములు ఉన్న సాంచాలను పగులగొట్టి అమ్ముకొని రోడ్డుమీద పడ్డారన్నారు. యారాన్ డిపో తెస్తానని ఇంతవరకు తీసుకురాకపోవడంతో మధ్య దళారులు ఎక్కువయ్యారన్నారు. బ్యాంకుల్లో లోన్ ఇస్తామని ఇప్పించలేదని, కాటన్ పరిశ్రమలో డైయింగులు, సైజింగులు పూర్తిగా ముతబడ్డాయని, కాటన్ నడుపుకుందమన్నా అదికూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి పద్మశాలీల బతుకులు మార్చామని చెప్పుకుంటున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం, మంత్రి కేటీఆర్ పద్మశాలీలకు చేసిందేమీ లేదన్నారు. బతుకమ్మ చీరలతో సంవత్సరంపాటు ఉపాధి కల్పిస్తానన్న కేటీఆర్, కేవలం మూడు నెలల ఉపాధి కల్పిస్తూ కార్మికులను, ఆసాములను రోడ్డున పడేశారన్నారు. కేటీఆర్ సిరిసిల్లలో మెరుపు పర్యటనలు చేస్తున్నారని, కనీసం పద్మశాలీలను కలిసి పద్మశాలీల సమస్యలు విన్న పాపాన పోలేదన్నారు. స్పిన్నింగ్ మిల్ వల్ల నేతన్నలకు ఉపాధి దొరికేదని, దానిని కూడా ప్రభుత్వం అమ్ముకుందన్నారు. సిరిసిల్లలో పద్మశాలిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటేనే పద్మశాలీలకు, బీసీలకు న్యాయం జరుగుతుందని, పార్టీలు పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన వారికి టికెట్లు ఇవ్వాలని, లేనిపక్షంలో స్వతంత్ర అభ్యర్థిని గెలిపించుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆసాములు కస్తూరి రవీందర్, వల్లకట్ల భూమేష్, గోనె పరశురాములు, సబ్బని బాలయ్య, బోలి వీరేశం, వీరస్వామి, రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమం

ఎమ్మెల్సీ, కాంగ్రెస్ జగిత్యాల అభ్యర్థి జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-జగిత్యాల

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం, సంక్షేమం జరుగుతుందని ఎమ్మెల్సీ, కాంగ్రెస్ జగిత్యాల అభ్యర్థి జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలోని 28, 36,41 వార్డుల్లో కాంగ్రెస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు గిరి నాగభూషణం, బండ శంకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, బడుగు పద్మ రాజేందర్, కల్లేపల్లి దుర్గయ్య, నక్క జీవన్, గాజుల రాజేందర్, రమేష్ రావు, హరికృష్ణ, బొల్లి శేఖర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

మున్సిపల్ ఉద్యోగిపై బిఆర్ఎస్ నేత దౌర్జన్యం

అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న టౌన్ ప్లానింగ్ ఉద్యోగిపై గొల్లపల్లి సింగిల్ విండో చైర్మన్ దాడి

నాయకుడిపై పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ-జగిత్యాల

జగిత్యాల పట్టణంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకుడు చేపడుతున్న అక్రమ నిర్మాణం పనులను అడ్డుకోవడానికి వెళ్లిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై దాడి జరిగింది. ఈఘటన శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మున్సిపల్ సిబ్బంది, తోటి ఉద్యోగి జరిగిన ఘటనను సీరియస్‌గా తీసుకుని పోలీసులు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జగిత్యాల పట్టణంలోని విద్యానగర్‌లో నివాసం ఉంటున్న గొల్లపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు రోడ్డుపైకి వచ్చి డ్రైనేజీ మీద గోడ నిర్మాణం చేస్తున్నాడని, మున్సిపల్ కార్యాలయానికి ఫిర్యాదు వచ్చింది. వెంటనే టౌన్ ప్లానింగ్‌లో పని చేస్తున్న అశోక్ శుక్రవారం అక్కడికి వెళ్లి విచారణ చేపట్టారు. సదరు వ్యక్తి నా దగ్గరకే వస్తావా అంటూ అశోక్‌ను తిడుతూ, దౌర్జన్యం చేశారు. ఈ విషయాన్ని ఉద్యోగి అశోక్ కమిషనర్, టీపీఎస్, తోటి సిబ్బందికి తెలిపాడు. శనివారం జగిత్యాల పట్టణంలోని పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి


నవతెలంగాణ-జగిత్యాలటౌన్

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పట్టణ భూత్, వార్డు స్థాయి కన్వీనర్, కో కన్వీనర్, ముఖ్య నాయకులు సమావేశం శనివారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్, ఇన్‌చార్జి మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, కౌన్సిలర్‌లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందికి వ్యాస రచన పోటీలు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకరరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ స్థాయి అధికారి పోటీల్లో పాల్గొన్నారు. మొదటి మూడు స్థానాలలో వచ్చిన వారికి జాతీయ ఐక్యత దినోత్సవం అక్టోబర్ 31న బహుమతులు ప్రదానం చేయనున్నారు. మొదటి ముగ్గురు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత సాధిస్తారని చెప్పారు.



స్థానికులకే ప్రజలు పట్టం కట్టాలి

ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

నవతెలంగాణ-మల్లాపూర్

స్థానికంగా ఉండి ప్రజలకు సేవ చేసే వారికి ప్రజలు ఓటు వేసి భారీ మెజారిటీ గెలిపించాలని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని ముత్యంపేట, హుస్సేన్‌నగర్, రాఘవపేట, నడికూడ, మొగిలిపేట గ్రామాల్లో బీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ సంజయ్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి చేసే వారికి ఓటు చేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కాటి పెల్లి సరోజన, జడ్పీటీసీ సంధి రెడ్డి శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, నత్తి లావణ్య భూక్యా రుక్మ గోవింద నాయక్, సయ్యద్ హైదర్, సింగిల్ విండో చైర్మన్ బద్దం అంజిరెడ్డి, ఎంపీటీసీల పోరం మండల అధ్యక్షుడు ఏనుగు రామిరెడ్డి, ఎంపీటీసీ ఆకుతోట రాజేష్, రైతుబంధు జిల్లా సమితి సభ్యులు డీలర్ మల్లయ్య, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

పేరిక కుల సంఘం ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

నవతెలంగాణ- జగిత్యాల

జగిత్యాల పట్టణలోని బీఎల్ఎస్ గార్డెన్‌లో నియోజకవర్గ పేరిక కుల సంఘం ఆత్మీయ సమ్మేళనం శనివారం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్, మాజీ మంత్రి రాజేశం గౌడ్, లైబ్రరీ ఛైర్మెన్ డా చంద్ర శేకర్‌గౌడ్ హాజరయ్యారు. అనంతరం నూతనంగా నియామకం అయిన జిల్లా పేరిక సంఘం యువజన కార్యవర్గాన్ని సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పేరిక సంఘం అధ్యక్షుడు బాల ముకుందం, పాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ నక్కల రవీందర్ రెడ్డి, పేరిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజమౌళి, ఉపాధ్యక్షులు కట్ట రాజేందర్, సర్పంచులు బొడ్డు దామోదర్, అంకతి మల్లయ్య పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

నవతెలంగాణ -మెట్‌పల్లి

మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో మార్క్‌ఫెడ్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని డీఎంఓ ప్రకాష్, మార్క్ ఫెడ్ డీఎం దివ్యభారతి ప్రారంభించారు. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరక ల్పించాలని మొక్కజొన్న కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని క్వింటాల్‌కు రూ.2090 మద్దతు ధర పొం దాలని సూచించారు. రైతులు దళారులని నమ్మి మోస పోవద్దని కోరారు ఈ కార్య క్రమంలో కార్యదర్శి రమణ, జెట్టి నరసయ్య, అధి కారులు, రైతులు, దడ్వాయిలు, జాడు అమాలీలు, పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కరాటే పోటీలకు విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-మెట్‌పల్లి

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా స్థాయి కరాటే టోర్నమెంట్ కోసం అండర్ 14, 50కేజీల విభాగంలో పట్టణానికి చెందిన జస్వంత్ ప్రథమ స్థానంలో నిలిచి ఉమ్మడి జిల్లా కరాటే పోటీలకు ఎంపికైనట్టు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మీరాంనాయక్ తెలిపారు. ఉమ్మడి జిల్లాస్థాయి పోటీలు ఆదివారం జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, సభ్యులు లింగయ్య, కాంతరావు, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కరాటే శిక్షకులు వంశీ నాయుడు, కరాటే కోచ్ నవీన్, విద్యార్థులు, తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న చల్మెడ లక్ష్మినరసింహారావు

చల్మెడ ప్రచారం..

నవతెలంగాణ-కథలాపూర్

కథలాపూర్ మండలంలోని తాండ్రియాల, అంబారిపేట, తుర్తి, పోసానిపేట, ఇప్పపల్లి, పోతారం, కలికోట గ్రామాల్లో బీఆర్ఎస్ వేముల వాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మినరసింహారావు ప్రచారం నిర్వహించారు. తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతి-గణేష్, వైస్ ఎంపీపీ గంద్ర కిరణ్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగేశ్వర్‌రావు, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గడిలా గంగా ప్రసాద్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు చీటి విద్యా సాగర్‌రావు, రైతు సంఘం అధ్యక్షుడు గడ్డం భూమా రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయంలో ప్రారంభం

నవతెలంగాణ-కథలాపూర్

కథలాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఒద్దినేని హరిచరణ్‌రావు, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు, జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతి-గణేష్, వైస్ ఎంపీపీ గంద్ర కిరణ్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగేశ్వర్ రావు, బి.ఆర్.ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గడిలా గంగా ప్రసాద్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ -ఎండపల్లి

ఎండపల్లి మండలం పాత గూడూరు గ్రామానికి చెందిన గాలిపెల్లి హన్మయ్య(70) శుక్రవారం రాత్రి మృతి చెందాడు. అంబేద్కర్ సంఘం నాయకులు బోయిని మధు, తాళ్ళపెల్లి కుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాస్‌రావు దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి రూ.5 వేల ఆర్థిక సాయం మాజీ సర్పంచ్ కొంగల చంద్రారెడ్డి ద్వారా మృతుడి కుటుంబానికి అందజేశారు.

ఘనంగా వాల్మీకి జయంతి



నవతెలంగాణ-మల్లాపూర్

మండలంలోని వీరీరావు పేట గ్రామంలో బోయ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని గ్రామంలో పురవీధుల గుండా ఊరేగించారు. అనంతరం ఆలయంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కృష్ణారావు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
పెద్దపల్లి
ఆదివారం 29.10.2023 www.navatelangana.com

బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్లాలి

▸ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

నవ తెలంగాణ -సుల్తానాబాద్
బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి యువతకు దిశానిర్దేశం చేశారు. శనివారం స్థానిక ఎస్వీఆర్ గార్డెన్‌లో జరిగిన మండల యువత సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చేసేందుకు యువత నిరంతరం శ్రమించాలని సూచించారు. ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు మాట్లాడుతూ యువత ప్రచారంలో ముందుండి దాసరి మనోహర్ రెడ్డి విజయానికి కృషి చేయాలని యువతకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పురం ప్రేంచందర్‌రావు యువత మండల అధ్యక్షుడు గుడుగుల సతీష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్‌గౌడ్‌లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దాసరి

సంక్షేమాలే విజయానికి ప్రగతి బాటలు

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్
తెలంగాణ సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు మూడోసారి బాటలు వేస్తాయని మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ చందర్‌రావు, ఎంపీపీ బాలాజీరావు అన్నారు. శనివారం సుల్తానాబాద్ మండలంలోని గొల్లపల్లి కదంబాపూర్ అల్లిపూర్ గ్రామాలలో దాసరి మనోహర్ రెడ్డి విజయమే లక్ష్యంగా విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. గ్రామాలలో గడపగడప తిరుగుతూ గతంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం బాలాజీ రావు, ప్రేమ్ చందర్‌రావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో దాసరి మనోహర్ రెడ్డి చేసిన సేవలు, అభివృద్ధి పనులే మరోసారి పట్టం కడతాయని అన్నారు. ఈ కార్యక్ర మంలో గొల్లపల్లి గ్రామ సర్పంచ్ బండారి రమేష్, అల్లిపూర్ సర్పంచ్ వసంత మోహన్ రెడ్డి, కదంబాపూర్ సర్పంచ్ కోడం సురేఖ అజయ్, ఎంపీటీసీ గట్టు శ్రీనివాస్, మోలుగురి అంజయ్య గౌడ్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పురం రమణలతోపాటు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఓసీపీ-5 పనులపై పరిశీలించిన సింగరేణి డైరెక్టర్

నవతెలంగాణ-గోదావరిఖని:
సింగరేణి ఆర్జీ-1 జీఎం కార్యాలయంలోని డైరెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వీకే శ్రీనివాస్ జీడీకే ఓసీపీ-5కి సంబంధించి శనివారం మ్యాప్‌లను పరిశీలించి, అక్కడ జరుగు తున్న పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా డైరెక్టర్ జీడీకే ఓసీపీ-5 ప్రాజెక్టుకు సంబం ధించిన గ్యాలరీలలో, పని స్థలాలలో జరుగుతున్న పనుల గురించి, పరిశీలించి భవిష్యత్‌లో చేపట్టవల సిన ప్రణాళికల గురించి, తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు, రవాణాకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్, ప్రాజెక్ట్ అధికారి కె.చంద్రశేఖర్, ఇతర అధికారులున్నారు.


మ్యాప్‌లను పరిశీలిస్తున్న సింగరేణి డైరెక్టర్

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే నిరుపేదలకు న్యాయం

ఐదో వార్డ్ ఇన్‌చార్జ్ గరిగే శ్రీనివాస్
నవ తెలంగాణ -సుల్తానాబాద్
కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే నెరవేర్చుతుంది అని నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే న్యాయం జరుగుతుందని ఐదోవార్డు ఇన్‌చార్జ్ గరిగే శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రం లోని 5వ వార్డులో ఇన్‌చార్జ్ గరిగే శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ఇంటింటా తిరుగుతూ ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణారావుకి ఓటు వేయాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభు త్వం ఉన్నప్పుడు పేదలకు అనేక సంక్షేమ ఫలాలు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య, అంతటి అన్నయ్య గౌడ్, సాయిరీ మహేందర్, శ్రీగిరి శ్రీనివాస్, కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్యలు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

అభివృద్ధిని చూసి ఆదరించండి

నవ తెలంగాణ -సుల్తానాబాద్
రాష్ట్ర ప్రభుత్వం అవలంభించిన సంక్షేమాన్ని చూసి మరోసారి దాసరి మనోహర్ రెడ్డికి ఓటేసి గెలిపించాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సతీమణి దాసరి పుష్పలత ఓటర్లను కోరారు. శనివారం సుల్తానాబాద్ లోని 9,10వ వార్డుల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. గడపగడపని తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ దాసరి మనోహర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. దాసరి పుష్పలత వెంట మున్సిపల్ చైర్మన్ ముత్యం సునీత రమేష్ గౌడ్, పారుపల్లి జ్ఞానేశ్వరి-గుణపతి, పసేడ్ల మమత సంపత్, అనుమలఅరుణ- బాబురావులు ఉన్నారు.


దాసరి సతీమణి ప్రచారం

తప్పుడు ప్రచారం మానుకోకపోతే కార్మికులే బుద్ధిచెప్తారు

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ:
తప్పుడు ప్రచారం చేస్తూ నాయకులుగా చెలామణి అవుతున్న వారు పద్ధతి మార్చుకోకపోతే కార్మికులే బుద్ధి చెప్తారని టీబీజీకేఎస్, ఓసీపీ-3 సెక్రెటరీ కొంగర రవీందర్ అన్నారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంలో ఏరియా కమిటీ, మైన్స్ కమిటీగా ఉన్న సభ్యులను రెండు నెలల కిందనే పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని యూనియన్ పేరు చెప్పుకొని పైరవీలు చేసుకొని పైసలు దండుకొన్న వారు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అలాంటి అసత్య ప్రచారాలు మానుకోకపోతే కార్మికులే వారికి తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఆయన అన్నారు.

ఓసీపీ-3 సందర్శన

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ:
ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3ని డైరెక్టర్ ఆపరేషన్ ఎన్వీకే శ్రీనివాస్ శనివారం సందర్శించారు. ఓసీపీ-3లో గుత్తేదారు పనులు నిర్వహి స్తున్న అర్వీ ఆర్-1 కంపెనీ ఉత్పత్తిని పరిశీలించి ఉత్పత్తిని పెంచే విధం గా చర్యలు తీసుకోవాలని, అలాగే నూతనంగా ఓవర్ బర్డన్ తొల గింపు పనులు చేపట్ట నున్న ఆర్వీఆర్-2 గుత్తేదారు సంస్థ త్వరితగతిన పనులను ప్రారంభించే విధంగా చూడాలని తగు సూచనలు చేశారు. ఆయన వెంట ఏరియా జన రల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ, జీఎం ఆర్జీ-1 చింతల శ్రీనివాస్, ఓసీపీ-3, ఓసీపీ-5 గనులకు సంబంధించిన అధికారులు ఉన్నారు.


పరిశీలిస్తున్న అధికారులు

ఎన్నికలు ముగిసే వరకు ప్రజావాణి రద్దు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
నవతెలంగాణ -పెద్దపల్లి
జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల విధుల్లో అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహ ణ లో భాగంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలి కంగా రద్దు చేయడం జరిగిందని, ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

రెండోరోజు కొనసాగిన

రిఫ్రెషర్స్ శిక్షణా శిబిరం


మాట్లాడుతున్న ఏజీఎం లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-గోదావరిఖని:
సింగరేణి ఆర్జీ-1 పరిధిలోని సీఈఆర్ క్లబ్‌లో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి జిల్లా అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రిఫ్రెషర్స్ శిక్షణా శిబిరం రెండోరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జీ-1 ఏజీఎం పర్స నల్ లక్ష్మీనారాయణ హాజరై, అక్కడ జరుగుతున్న ఏర్పా ట్లు, శిక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. సింగరేణి వ్యాప్తంగా వచ్చిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు 3 రోజుల పాటు రిఫ్రెషర్స్ శిక్షణ శిబిరం ద్వారా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ సింగరేణి, అనుబంధ పాఠశాలలో ఆసక్తి కనబరిచిన విద్యార్థులకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా క్రమశిక్షణ, దేశం పట్ల అంకిత భావన,వివిధ అంశాలలో శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్ర మంలో సీనియర్ పీవో బి.సారంగపాణి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ సాయి నిరంజన్, డిస్ట్రిక్ట్ సెక్రటరీ కె.భాస్కర్, డిస్ట్రిక్ట్ సెక్రటరీ వి.వెంకటేష్, దేవేందర్, బుచ్చయ్య, రాంచందర్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ రమేష్ తదితరులున్నారు.

ఏరియా ఆసుపత్రిని సందర్శించిన జనక్ ప్రసాద్

నవతెలంగాణ-గోదావరిఖని:
గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనర ల్ జనక్ ప్రసాద్ శనివారం సందర్శించారు. కార్మికులు, పేషెంట్స్, డాక్టర్లను, స్టాఫ్ నర్సులను, కాంట్రాక్ట్ కార్మి కులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమస్యలపై ఏసీఎంవో డాక్టర్ కిరణ్ రాజ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంట నాయకులు సదానందం, నర్సింహ రెడ్డి, ధర్మపురి, వికాస్ కుమార్ యాదవ్‌లున్నారు.


సమస్యలను తెలుసుకుంటున్న జనక్ ప్రసాద్

ఎన్నికలను పక్కా ప్రణాళికతో పారదర్శకంగా నిర్వహించాలి

• రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవ తెలంగాణ- పెద్దపల్లి
అసెంబ్లీ సాధారణ ఎన్నికలను పక్కా ప్రణాళికతో పారదర్శకంగా నిర్వహించి విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులకు సూచించారు. శనివారం ఆయన కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీస్ అధికారులు, రిటర్నింగ్ అధికారులతో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, సంసిద్ధత, ఫామ్-6,7,8, ఎలక్టోరోల్,జెండర్ రేషియో, పోలింగ్ కేంద్రాలు,చెక్ పోస్టులు, ఇతర ఎన్నికల ఏర్పాట్ల నిర్వహణపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాల్లో చేపట్టిన ఎన్నికల ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఈవోకు జిల్లా ఎన్నికల అధికారులు వివరించారు. సీఈవో వికాస్‌రాజ్ మాట్లాడుతూ, జిల్లాలోని నియోజకవర్గాల వారిగా సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన వివరాలను రాజకీయ పార్టీల నుంచి సలహాలను స్వీకరించి, క్షేత్ర స్థాయిలో సమీక్షించు కోవాలని, సీ- విజిల్ యాప్ గురించి స్వీప్ కార్యక్ర మాల ద్వారా గ్రామ స్థాయిలోని ప్రజల వరకు తీసుకు వెళ్లి అవగాహన కల్పించే దిశగా చర్యలు చేపట్టాల న్నారు. ఎక్కడ కూడా బెల్ట్ షాపులు లేకుండా చూడాలని, ఇదివరకు జారీచేసిన లైసెన్స్‌డ్ ఆయుధాలను స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. గతంలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదైన ప్రాంతాలపై అధికారులు దృష్టి సారించి పోలింగ్ శాతం పెంచేదిశగా కృషిచేయాలన్నారు. క్యూఆర్ కోడ్, సరైన పత్రాలు లేకుండా బ్యాంకులు తరలించే నగదును సీజ్ చేయడంతో పాటు వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్బన్, రూరల్ ప్రాంతాలలో బీఎల్‌వోలు నిర్వహించే ఎన్నికల విధులను ఎప్పటి కప్పుడు పరిశీలించాలన్నారు. ఎన్నికల సామాగ్రి అప్పగింత, తరలింపులో సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీజీ సంజయ్ కుమార్ జైన్, డీఐజీ కే రమేష్ నాయుడు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారులు ప్రఫుల్ దేశాయ్, యాస్మిన్ బాషా, ముజమ్మిల్ ఖాన్, కెమ్యా నాయక్, రామగుండం సీపీ రెమో రాజేశ్వరి, ఎస్పీలు,రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

c m y k

తీగల వంతెనపై ప్రతిపక్షాల రాద్ధాంతం అర్థరహితం

మంత్రి గంగుల కమలాకర్



నవతెలంగాణ - కరీంనగర్ : తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక ప్రతిపక్షాలకు కడుపు మంట.. కండ్లు మండి విష ప్రచారం చేస్తున్నాయని బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. నగరంలోని తీగల వంతెనను శనివారం మేయర్ యాదగిరి సునీల్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. తెలంగాణకు తలమానికమైన తీగల వంతెనపై తలెత్తిన చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి పెద్దదిగా చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు, అయోమయానికి గురిచేస్తూ ప్రతిపక్షాలు రాద్ధాంతం చేయడం అర్థరహితమని అన్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో ఎలాంటి లోపాలు లేవని, ప్రపంచంలోనే పెద్దపెద్ద ప్రాజెక్టులు నిర్మించిన టాటా సంస్థ ఈ నిర్మాణం చేపట్టిందని, పూర్తి స్థాయిలో నాణ్యతతో నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు.

దొంగ మాటలు.. మొసలి కన్నీళ్లకు మోసపోవద్దు

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని

దొంగ మాటలు, మొసలి కన్నీళ్లను కారుస్తూ రామగుండం ప్రజల వద్దకు వచ్చే వారిని నమ్మితే మోసపోతారని, కాంగ్రెస్‌ను గెలిపిస్తే తినే కంచంలో మన్ను పోసుకున్నట్టేనని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 48వ డివిజన్‌లో శనివారం నిర్వహించిన ప్రజాఅంకిత యాత్రలో డివిజన్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలోనే ఏరాష్ట్రంలోనూ లేనివిధంగా వృద్ధుల కోసం ఆసరా పెన్షన్లు, పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్ల కోసం కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్, రైతుబంధు, రైతుభీమా, దళిత బంధువంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి, సమర్థవంతంగా సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తేనే ఇప్పుడు అమలులో ఉన్న పథకాల కొనసాగింపుతో పాటుగా మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలన్నీ అమలవుతాయన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి రాష్ట్రంలో కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా చేయాలని,రామగుండంలో రెండో సారి తనకు అవకాశం కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, ఆడివిజన్ కార్పొ రేటర్ పొన్నం విద్య-లక్ష్మణ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కౌశిక్ హరి, తానిపర్తి గోపాలరావు, సింహాచలం రత్నాకర్, జక్కుల తిరుపతి, బెందె నాగభూషణం గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ భారత జోన్ స్కిల్ ట్యాంక్ ఎగ్జిబిషన్‌కు పారమిత విద్యార్థిని ఎంపిక


విద్యార్థిని అభినందిస్తున్న విద్యాసంస్థల చైర్మెన్

నవతెలంగాణ - కరీంనగర్

నగరంలో పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో పదో తరగతి శుభశ్రీ సాహు శాస్త్రీయ ఆవిష్కరణలో చేసిన కృషికి ఓఎల్ఎల్ఎస్ సీఎన్ఎన్ టీవీ 18 స్కిల్ జోనల్ రౌండ్‌లో పాల్గొనడానికి ఎంపికైంది. స్కిల్ ట్యాంక్ సీజన్-1 జోనల్ రౌండ్‌కు, దక్షిణ జోన్ నుంచి 500 మందికిపైగా పాల్గొననుండగా అందులో శుభశ్రీ ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా తెలిపారు. జోనల్ రౌండ్ ఐడియా పిచ్ ప్రెజెంటేషన్ నవంబర్ 5, 6వ తేదీలలో కర్ణాటక రాష్ట్రంలోని జైన్ ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో జరగనుంది. శుభశ్రీ తన గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహు ఆధ్వర్యంలో పర్యావరణ అనుకూలమైన, మల్టీఫంక్షనల్, తక్కువ ధర, పోర్టబుల్ వ్యవసాయ యంత్రాన్ని అభివృద్ధి చేయడం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేసిందన్నారు. శుభాశ్రీ కేవీఆర్ఎస్ఎస్ సొసైటీ నుంచి స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డును, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుంచి ఇన్‌స్పైర్ అవార్డును అందుకుందని, సీబీఎస్ఈ నేషనల్ సైన్స్ ఎగ్జిబిషన్ 2023 విజేతగా కూడా నిలిచిందన్నారు. నవంబర్‌లో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్టీ), జనవరిలో అకడమిక్ కోసం ఇనిషియేటివ్ ఫర్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ (ఐఆర్ఐఎస్) నిర్వహించే ప్రీ ఇంటర్నేషనల్ సైన్స్ ఫెయిర్-2024లో పాల్గొనడానికి నేరుగా ప్రవేశం పొందిందని చెప్పారు. ఈ సందర్భంగా శుభశ్రీని పారమిత విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రాకేష్, వీయూఎం ప్రసాద్, వినోద్ రావు, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ తక్షణమే యుద్ధం విరమించాలి

సీఐటీయు జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ముకుందరెడ్డి

నవతెలంగాణ - మానకొండూర్

పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ సీఐటీయూ కరీంనగర్ జిల్లా రైస్ మిల్లు ఆపరేటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం మానకొండూర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పాలస్తీనీయన్లు వారి సొంతగడ్డపైనే పరాయివారైపోయారని అన్నారు. పాలస్తీనాను ఇజ్రాయెల్ ఆక్రమించుకుంటుందని, హమస్ దాడిని సాకుగా చేసుకొని గాజాలోని సామాన్య పాలస్తీనీయన్లను చంపేయడం దారుణమన్నారు. పాలస్తీనాకు సంఘీభావంగా సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలియజేస్తుందన్నారు. అమెరికా అండతో పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధకాండ, అమానుష దాడులు చేస్తుందని తీవ్రంగా ఖండించారు. ఇజ్రాయిల్ ఈ నెల ఏడు నుంచి పాలస్తీనాపై దాడులను ప్రారంభించిందని, ఈ దాడులను తక్షణమే నిలిపేయాలంటూ ఐక్యరాజ్య సమితి అనేక తీర్మానాలు చేసినప్పటికీ, అమెరికా తన వీటో అధికారాన్ని ఉపయోగిస్తూ, కుట్రలకు తెగబడిందని విమర్శించారు. వేలాది మంది పాలస్తీనియన్లను హత్యచేసిందని అన్నారు. పాఠశాలలు, ఆస్పత్రులపై సైతం దాడులు చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. చివరికి ఆహారం, తాగునీరు అందకుండా చేయడమే కాక ఇతర దేశాలు పాలస్తీనాకు పంపుతున్న సహాయాన్ని కూడా అందకుండా చేస్తున్నాయని తెలిపారు. క్షతగాత్రులకు వైద్యం అందించేందుకు జనరేటర్లకు కావాల్సిన ఇంధనాన్ని కూడా అడ్డుకోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఇప్పటికే మూడువేల మంది చిన్నారులు సహా ఏడువేల మంది మరణించారని వివరించారు. సుమారు 10వేలకు పైగా గాయాలపాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల సంఖ్యలో శరణార్థులుగా మారారని, ప్రపంచ దేశాలన్నీ ముక్తకంఠంతో ఈ యుద్ధాన్ని ఖండిస్తున్నాయని తెలిపారు. ఈ యుద్ధాన్ని వెంటనే విరమించి పాలస్తీనా ఉనికిని గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు సిహెచ్ భద్రయ్య, ప్రధాన కార్యదర్శి గట్టు సతీష్, ఎస్.రమేష్, ఎలిమి రమేష్, గంజాల గోపి, పిట్టల సంపత్, ఎలవేని, కొమురయ్య, ఎడ్ల మల్లారెడ్డి, ప్రతాపరెడ్డి, గట్టు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెరిగిన తెలంగాణ రాబడి

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్

నవతెలంగాణ - కరీంనగర్ : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాబడి అనూహ్యంగా పెరిగిందని రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ అన్నారు. శనివారం నగరంలోని సీతారాంపూర్‌లో నిర్వహించిన చొప్పదండి ముఖ్య కార్యకర్తల సమావేశానికి మంత్రి గంగుల కమలాకర్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు చొప్పదండి బీఆర్ఎస్ నేతలు వినోద్ కుమార్, గంగుల కమలాకర్, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను శాలువాలతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. తెలంగాణలో రాబడి రూ.75వేల కోట్లు దాటిందని చెప్పారు. గోదావరి నదిపై ఆరు ప్రాజెక్టులు కాళేశ్వరం, సుందిల్ల, అన్నారం, మేడిగడ్డ, తుపాకుల గూడెం, తుక్కుగూడెం ప్రాజెక్టులను పూర్తి చేశామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాబడిని కేవలం గ్రామీణ, పట్టణాల నిమిత్తం వినియోగిం చనున్నామని స్పష్టం చేశారు. మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. లీప్ ఫార్వర్డ్ విధానంలో దూసుకుపోనుందని చెప్పారు. చొప్పదండి ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించిన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కిరణ్ కుమార్, షర్మిల, కేవీ రాంచంద్రం, పవన్ కళ్యాణ్‌కు తెలంగాణతో ఏం సంబంధమని ప్రశ్నించారు. కార్యక్రమంలో మేయర్ సునీల్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత



నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని వావిలాల గ్రామంలో జిల్లా టాస్క్‌ఫోర్స్ (ప్రొహిబిషనరీ, ఎక్సైజ్) దాడులు నిర్వహించి, అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు టాస్క్‌ఫోర్స్ సీఐ నాగేశ్వర్ తెలిపారు. బత్తిని రాణి, పళ్ళ వెంకన్న, కట్కూరి సందీప్ అనే వ్యక్తులు అక్రమంగా మద్యం తరలిస్తుండగా 65మద్యం సీసాలు, 24 బీర్లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో స్థానిక ఎక్సైజ్ సీఐ అక్బర్ హుస్సేన్, హెడ్ కానిస్టేబుల్ ఎస్‌డి మోసిన్ (టాస్క్‌ఫోర్స్), కానిస్టేబుల్లో కుమార్ యాదవ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండిలో రసవత్తరంగా రాజకీయం..

- పాత కాపుల మధ్యే ప్రధాన పోటీ
- జోరుగా సాగుతున్న ప్రచారం

నవతెలంగాణ-గంగాధర/చొప్పదండి

ప్రధాన పార్టీల టిక్కెట్లు 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ పడిన నేతలకే మళ్లీ చేజిక్కాయి. దీంతో పాత ముఖాలే తెరపైకి చేరగా, చొప్పదండి అసెంబ్లీ సెగ్మెంట్‌లో రాజకీయం రసవత్తరంగా మారింది. ఉవ్వెత్తున లేచిన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంతో చొప్పదండి గడ్డపై గులాబీ జెండా రెపరెపలాడుతుండగా, దశాబ్దకాలంగా హస్తం హవా లేకుండా పోగా, కమలం వాడి పోయింది. గత రెండు టర్ములకు భిన్నంగా కొనసాగుతున్న 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు నాడి చెప్పలేని విధంగా మారగా, మళ్లీ పాత కాపుల మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. దీంతో గెలుపుపై ధీమాలో ఉన్న ఆయా పార్టీల అభ్యర్థులు చేపడుతున్న ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రస్తుత ఎన్నికల్లో చొప్పదండి నియోజకవర్గంలో మహిళా ఓటర్లే కీలకంగా మారగా, మారిన పరిస్థితులకు అనుగుణంగా బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్, కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం, బీజేపీ అభ్యర్థి బొడిగె శోభ ఓటర్లను ఆకట్టుకోవడానికి తమదైన తీరులో ప్రచారాన్ని సాగిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు టిక్కెట్టు ఖరారు కావడంతో 20రోజుల కిందే అధికారిక ప్రచారాన్ని చేపట్టగా, అనధికారికంగా మేడిపల్లి సత్యం, బొడిగె శోభ ప్రచారాన్ని చేపట్టారు. కాస్త ఆలస్యమైన కాంగ్రెస్ టిక్కెట్టు మేడిపల్లి సత్యంకు ఖరారు కాగా, బీజేపీ టిక్కెట్టు మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభకు ఖరారు అయ్యాయి. దీంతో అధికారికంగా ప్రచారం మొదలు పెట్టిన కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం తమ పార్టీ మేనిఫేస్టో ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో ముందుకు సాగుతుండగా, బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ అభివృద్ధి, సంక్షేమంతోపాటు మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానంటూ ముందుకు సాగుతున్నారు. మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తన హయాంలో చేపట్టిన అభివృద్ధిన చూసి మరోసారి అవకాశం కల్పించాలంటూ ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం సాగిస్తున్నారు. ఓ టర్మ టీడీపీ పక్షాన, 2018లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన మేడిపల్లి సత్యం ఓటమి చెందారు. అయినా ప్రజా సమస్యలపై ఎక్కుపెడుతూ ప్రజల మధ్యనే ఉంటూ మరోసారి కాంగ్రెస్ టిక్కెట్టును కైవసం చేసుకున్న మేడిపల్లి సత్యం ప్రజల సానుభూతిని కూడగట్టుకుని ఎమ్మెల్యేగా విజయం సాధించాలనే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. చొప్పదండి నియోజక వర్గంలోని అన్ని మండలాలు ఒకప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే ఉండగా, ప్రస్తుతం 3 జిల్లాల కలయిగా మారింది. చొప్పదండి, గంగాధర, రామడుగు కరీంనగర్ జిల్లాలో ఉండగా, రాజన్న సిరిసిల్ల జిల్లాలో బోయినిపల్లి, జగిత్యాల





జిల్లాలో కొడిమ్యాల, మల్యాల మండలాలు ఉన్నాయి. దీంతో అభ్యర్థులు ప్రచారాన్ని చేపట్టడానికి ఎటు వెళ్లాలన్నా దూర భారం పెరిగి ముచ్చెమటలు పడుతున్నాయి. చొప్పదండి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 186 గ్రామాలు ఉండగా, బీఆర్ఎస్ అభ్యర్థి ఇప్పటికే సగం గ్రామాల్లో ప్రచారాన్ని పూర్తి చేయగా, కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం అనధికారికంగా, ఇప్పుడు అధికారికంగా ఆయా మండలాల్లోని ఆయా గ్రామాల్లో ప్రచారాన్ని పూర్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తనకు టిక్కెట్టు ఖరారైన పది రోజుల నుండి ప్రచారాన్ని ముమ్మరం చేయగా, తనకు ఉన్న ప్రచార అనుభవంతో అన్ని గ్రామాల్లో ప్రచారం పూర్తి చేయడానికి వేగం పెంచారు. అధికార పార్టీ బీఆర్ఎస్‌కు ప్రజాప్రతినిధులు, మాజీలు, పార్టీ శ్రేణుల బలం, బలగం ఎన్నికల ప్రచారంలో ఎక్కడికి వెళ్లిన అధికంగా కనిపిస్తుండగా, అక్కడక్కడ కాంగ్రెస్‌కు ఊపు కనిపిస్తుంటే, బీజేపీకి వేళ్లపై లెక్కించే పార్టీ క్యాడర్‌తో ప్రచారం సాగుతోంది. యువత, మహిళలను టార్గెట్ చేస్తూ ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ ప్రచారం సాగిస్తుంటే, బడుగు, బలహీన వర్గాల ఓటర్లను చైతన్య పరుస్తూ బీఎస్పీ అభ్యర్థి కొంకటి శేఖర్, ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి ముత్యాల విజయ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని సాగిస్తున్నారు. ప్రజల్లో చైతన్యం తేవడం ద్వారే ఓట్లు సాధించి విజయం సాధిస్తామని ఆయా పార్టీల అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

గెలుపెవరిదో..

అసెంబ్లీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో నిన్న, మొన్నటి వరకు ఉన్న అకలను లేకుండా చేసుకుని సాఫీగా ఎన్నికల ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్, బీజేపీలో ఉన్న క్యాడర్‌ను కాపాడుకుని మేడిపల్లి సత్యం, శోభ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అయితే చొప్పదండి గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగరేయాలని తాపత్రయంతో ఉన్న సుంకె అదే జోష్‌తో ముందుకు సాగుతుండగా, సానుభూతితో గట్టెక్కేందుకు మేడిపల్లి, తన టర్మ్‌లో చేపట్టిన అభివృద్ధి, పరిచయాలే తన విజయానికి దోహదం అవుతాయని బొడిగె వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. ఏదీ ఏమైన ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారం సాగిస్తున్న ప్రధాన పార్టీ నేతల్లో విజయం ఎవరిని వరిస్తుందో, గెలుపు ఎవరి వశం అవుతుందో వేచి చూడాల్సిందే.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9
పెద్దపల్లి
ఆదివారం | 29.10.2023 | www.navatelangana.com

దరియాపూర్‌లో పోలింగ్ బూత్‌ల పరిశీలన

నవతెలంగాణ-ముత్తారం:

ముత్తారం మండలం దరియాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పోలింగ్ బూత్ సెంటర్‌ను మంథని నోడల్ అధికారి రాంబాబు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బిల్డింగ్ పరిసరాలతోపాటు మరుగుదొడ్లను శుభ్రం చేయించాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున పోలింగ్ బూత్‌లను పరిశీలించడం జరుగుతుందన్నారు. పోలింగ్ బూత్‌లలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు ముందస్తుగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పోలింగ్ బూత్ వద్ద లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు పరిసరాలను శుభ్రం చేయించాలని సర్పంచ్, కార్యదర్శులకు సూచించారు.


పోలింగ్ సెంటర్‌ను పరిశీలిస్తున్న అధికారులు

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-ముత్తారం:

ముత్తారం మండల వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు ఆధ్వర్యంలో యువకులు పెయ్యల నరేష్, అనుము నరేష్, మిడిదొడ్డి వెంకటేష్‌లు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ముత్తారం ఉప సర్పంచ్ దేవునూరి సతీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు అలోవోజు రవీందర్, గ్రామశాఖ యూత్ అధ్యక్షుడు పెయ్యాలా అంజి, భానుచందర్ తదితరులున్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న కిషన్‌రెడ్డి

కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-ముత్తారం:

ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ వార్డు సభ్యులు నాంసాని విజయ సదయ్య, గొర్ల శ్రీనివాస్ యాదవ్, సామ శంకర్ యాదవ్‌లు శనివారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు వాజీద్‌పాషా, గాదం శ్రీనివాస్, ఆకోజు అశోక్, కుక్కల చందు, లక్కం ప్రభాకర్ తదితరులున్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

ఓటమి భయంతోనే కాంగ్రెస్,బీఆర్ఎస్ నాయకుల

అసత్య ప్రచారం : చందుపట్ల సునీల్‌రెడ్డి

నవతెలంగాణ-మంథని

మంథని నియోజక వర్గంలో బీజేపీ పార్టీ గెలుపు తథ్యమని ఓటమి భయంతోనే కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకులు నాకు టికెట్ రాదని అసత్య ప్రచారం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, చంద్రుపట్ల సునీల్ రెడ్డి, మైనూర్ ఎమ్మెల్సీ శశిల్‌జీ నామోసీ అన్నారు. శనివారంపెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో ఏర్పాటు చేసిన మంథని నియోజకవర్గ స్థాయి మండల కమిటీ,మోర్చాల కమిటీ,శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌ల సమావేశానికి ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు. మంథనిలో బీజేపీ పార్టీ గెలుపు చరిత్ర సృష్టిస్తుందని,ఒక కొత్త వ్యక్తికి ప్రజల అవకాశం ఇవ్వాలని చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలకు మన గెలుపు చెంపపెట్టు కావాలన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ఈసారి మంథనిలో బీజేపీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శిలారపు పర్వతాలు, మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డిలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పుట్ట మధు అసత్య ఆరోపణలు మానుకోవాలి

- చిన్న పిల్లలతో రాజకీయాల పాటలు పాడించడం ఆయన దిగజాడురు తనానికి నిదర్శనం
- మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి

నవతెలంగాణ-రామగిరి

26న అడవిముత్తారం మండలంలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మీద తప్పుడు నేరారోపణలు చేస్తూ, కులాన్ని ఉద్దేశించి పాట పాడించడం సరికాదని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. సెంటినరీ కాలనీలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభం శుభం తెలియని పసిపిల్లతో పాట పాడించడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని ఆయన అన్నారు. పుట్ట మధు గెలుపుకోసం ఎంతకైనా తెగిస్తాడని ఈ సంఘటన ద్వారా రుజువైందని అన్నారు. గతంలో దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు మీద ఆరోపించబడిన గంజాయి కేసులో సరైన సాక్షాలు దొరకకపోవడంతో పోలీసులు సదరు కేసును మూసివేస్తూ, అందుకు అనుమతించాలని న్యాయస్థానాన్ని కోరడం జరిగిందని హైదరాబాద్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ అన్ని రికార్డులు పరిశీలించి సదరు గంజాయి కేసులో శ్రీధర్‌బాబు మీద మోపబడిన అభియోగాలకు సంబంధించి సరైన సాక్షాధారాలు లేనందున శ్రీధర్‌బాబు మీద కేసును ఉపసంహరించడం జరిగిందన్నారు. అయినప్పటికీ బీఆర్ఎస్ అభ్యర్థి కేవలం ఎన్నికల్లో లబ్దిపొందాలన్న దురుద్దేశంతో తప్పుడు ఆరోపణలను చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నాడనీ, ఇప్పటికైనా ఇటువంటి నీచ రాజకీయాలను మానుకోవాలని హెచ్చ రించారు. అడవిముత్తారంలో పిల్లలతో పాడించిన పాటమీద పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కులాలపేరుతో ఓట్లు అడుగు తూ, కులాలను రెచ్చగొట్టేవిధంగా పాటలు పాడిస్తున్న పుట్ట మధూకర్ మీద, సభా నిర్వాహకుల మీద, చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషనర్‌కు, జాతీయ బాలల హక్కుల కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రొడ్డబాపు, ఐఎన్‌టీయూసీ నాయకులు కోట రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య ఎంపీటీసీలు చిందం మహేష్, కొప్పుల గణపతి, నాయకులు బర్ల శ్రీనివాస్, ముస్త్యాల శ్రీనివాస్, బండారి సదానందం, బోగె లింగయ్య, కాటం సత్యం, ఉడుత శంకర్ కండె పోషం తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తొట్ల తిరుపతి యాదవ్

పైపులైన్ పనులను పర్యవేక్షించిన

చైర్‌పర్సన్ పుట్ట శైలజ

నవతెలంగాణ-మంథని

మంథని పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటికీ నీరు అందించే నూతన మిషన్ భగీరథ పైపులైన్ పనులను శనివారం మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ పర్యవేక్షించి పరిశీలించారు. పట్టణ ప్రజలు త్రాగు నీటికి ఇబ్బందులు కలగవద్దనే ఉద్దేశంతో ప్రత్యేక శ్రద్ధతో వార్డులలోని ఇంటింటీకి నూతన మిషన్ భగీరథ పైపులైన్ ద్వారా తాగునీరు అందించడం జరుగుతుందన్నారు.


పనులను పరిశీలిస్తున్న పుట్ట శైలజ

బీసీ అభ్యర్థులను గెలిపించుకుంటాం

నవతెలంగాణ-మంథని

రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను గెలిపించుకునే దిశగా తాము ముందుకు సాగుతామని బీసీ సంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షుడు పిల్లి చంద్రశే ఖర్ ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని డివిజన్ పరిధిలోని అన్ని బీసీ సంఘాలను ఏర్పరచుకొని బీసీ సంఘాల జేఏసీగా ఏర్పడడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మంథని నియోజకవర్గ బీసీ సంఘాల జేఏసీ అధ్యక్షుడిగా పెద్దపల్లి మహదేవ్‌ను ఏకగ్రీవంగా నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి రఘువీర్ ప్రసాద్ కట్టెకోల పర్వతాలు యాదవ్, బొల్లం రవీందర్ గౌడ్, పెంచాల రమ్య యాదవ్, సమ్మెట స్వప్న, జక్కుల సతీష్, చాట్లపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీసీ జేఏసీ నాయకులు

పుట్ట మధూకర్ వాహనాన్ని

తనిఖీ చేసిన పోలీసులు

నవతెలంగాణ-మంథని

ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అన్ని చోట్లా ప్రత్యేకంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అందులో భాగంగానే మంథని పట్టణం గంగపూరిలో మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ వాహనాన్ని ఆయన వెంట ఉన్న వాహానాలన్నింటిని పోలీసులు తనిఖీలు చేశారు.



ఆధారాలు సమర్పించిన వెంటనే జప్తు చేసిన సొమ్ము విడుదల

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

నవ తెలంగాణ- పెద్దపల్లి

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో నిర్వహించిన తనిఖీలలో జప్తుచేసిన సొమ్మును జిల్లా గ్రీవెన్స్ కమిటీకి ఆధారాలను సమర్పిస్తే వెంటనే విడుదల చేస్తున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇప్పటివరకు 93 లక్షల 13 వేల 860 రూపాయలు నగదు జప్తు చేశామని,అందులో 89 లక్షల 49 వేల 850 రూపాయల నగదు జిల్లా గ్రీవెన్స్ కమిటీ పరిశీలన తరువాత ఇప్పటి వరకు విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

నియోజకవర్గ ప్రచార కమిటీ

అధ్యక్షుడిగా సెగ్గెం రాజేష్

నవతెలంగాణ-మంథని

మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షుడిగా సెగ్గెం రాజేష్‌ను నియమిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఉత్తర్వు లు జారీ చేశారు. ఈ మేరకు సెగ్గెం రాజేష్‌కు నియామకపత్రం అందజేశారు.


నియామకపు పత్రం అందజేస్తున్న పుట్ట మధు

బీసీకి సీఎం పదవి ప్రకటించడం అభినందనీయం

పోతరవేని క్రాంతి కుమార్

నవతెలంగాణ-మంథని

తెలంగాణలో అత్య ధిక శాతం ఉన్న బహుజనులకు స ముచిత స్థానం కల్పించే విధంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సూర్యాపేట బహిరంగ సభలో బీసీలను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించడం అభినందనీయమని బీజేపీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతి కుమార్ హార్షం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.


క్రాంతి కుమార్

మంథని డివిజన్ అసెంబ్లీ ఎన్నికల మీడియా కన్వీనర్‌గా ఇనుముల సతీష్

నవతెలంగాణ-మంథని

అసెంబ్లీ ఎన్నికల మీడియా మంథని డివిజన్ కన్వీనర్‌గా ఇనుముల సతీష్‌ను నియమిస్తూ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు శనివారం మంథనిలో ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నియామకం ఉత్తర్వులు అందించారు. మంథని డివిజన్‌లోని మంథని,రామగిరి,ముత్తారం, కమాన్‌పూ ర్ మండలాల్లో జరుగ నున్న అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని కోరారు. తన నియామకానికి కృషి చేసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు,జిల్లా అధ్యక్షుడు,యువ నాయకులు దుద్దిళ్ల శ్రీనుబాబుకు ఇనుముల సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.


నియామకపు పత్రం అందజేస్తున్న శ్రీధర్ బాబు

బూత్ లెవెల్ ఏజెంట్‌లు

సైనికుల్లా పనిచేయాలి

ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, మోహన్ జోషి

నవతెలంగాణ-మంథని

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బూత్ లెవెల్ ఏజెంట్లు నాయకులు కార్యకర్తలు సైనికుడిలా పనిచేయాలని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ ఏఐసీసీ కోఆర్డినేటర్ మోహన్ జోషి అన్నారు. మంథని నరసింహ శివకిరణ్ గార్డెన్‌లో నియోజక వర్గ బూత్ స్థాయి ఏజెంట్ల శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ కార్యదర్శి,మాజీ మంత్రి,ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, పెద్దపల్లి పార్లమెంట్ ఏఐసీసీ కోఆర్డినేటర్ మోహన్ జోషి పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ గెలుపు కోసం సైనికుడిలా పనిచేయాలన్నారు.



మాట్లాడుతున్న శ్రీధర్ బాబు

c m y k

నవతెలంగాణ
10
జగిత్యాల
ఆదివారం 29.10.2023 www.navatelangana.com

ఇటు కల్యాణం.. అటు కలవరం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

నవంబర్‌లో వివాహ ముహూర్తాలు ఎక్కువగానే ఉన్నాయి. శ్రావణమాసంలో ముహూర్తాలు తక్కువగా ఉండటంతో పెళ్లిళ్లు అంతగా జరగలేదు. కొందరు శ్రావణ మాసానికి కంటే ముందుగా సంబంధాలు మాట్లాడుకున్న వారు సమయం ఎక్కువగా ఉండాలని నవంబర్‌లో పెళ్లి పెట్టుకున్నారు. దీంతో వచ్చే నెలలో కల్యాణం తంతు అధికంగా జరిగే అవకాశం ఉంది. ఎన్నికలు కూడా అదే నెలలో జరగనుండటంతో అటు పెళ్లిళ్లు.. ఇటు ఎన్నికల హడావుడి ఎక్కువగా ఉండనుంది. ప్రచారంతో పాటు ఓటింగ్‌కు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉండటంతో అభ్యర్థులు కలవరానికి గురవుతున్నారు. ఉదాహరణకు నవంబరు 29న వివాహం ఉంటే మరుసటి రోజు ఓటింగ్ ఉంది. వివాహానికి బంధువులు, మిత్రులు వస్తుండటంతో



ఓటింగ్ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. దీంతో అభ్యర్థుల్లో గుబులు పట్టుకుంది.

16 నుంచి మంచి రోజులు ..

నవంబరు 16 నుంచి వివాహాలకు మంచి రోజులున్నాయి. 19, 21 నుంచి 24, 26, 29, ఆ తర్వాత డిసెంబరు నెల ముగింపు వరకు ముహూర్తాలు ఉన్నాయి. ఆయా ఘడియల్లో జిల్లాలో భారీగా పెళ్లిళ్లు జరిగే అవకాశం ఉంది. వచ్చే నెల 30న శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి. అంటే ఎన్నికలకు పదిహేను రోజుల ముందు నుంచి కల్యాణ వేడుకలు మొదలు కానున్నాయి. అభ్యర్థుల ప్రచారం, వివాహాలు ఒకేసారి జరగనుండటంతో మండపాల్లో అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు సందడి చేయనున్నారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల రాక అధికంగా ఉండటంతో విందు ఖర్చు పెరిగే అవకాశం లేకపోలేదు. ఇంతకు ముందు పెళ్లి పత్రికలు ఇచ్చి ప్రజాప్రతి నిధులను ఆహ్వానించినా వచ్చేవారు కాదు. నవంబరు 29న జరిగే వివాహాల వల్ల ఓటింగ్‌పై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో రాజకీయ పార్టీలను భయం వెంటాడుతోంది.

కాంగ్రెస్ నాయకుల విస్తృత ప్రచారం



పథకాలను వివరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మేడిపల్లి

ఉమ్మడి మేడిపల్లి మండలంలోని దేశాయిపేట, కాచారం గ్రామాల్లో వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ మద్దతుగా పార్టీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఏనుగు రమేష్‌రెడ్డి ఆధ్వ ర్యంలో ఇంటింటీ ప్రచారం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు తోకల నర్సయ్య, జిల్లా నాయకులు ఉరుమడ్ల లక్ష్మణ్, నీరటి మల్లేశం, ప్రధాన కార్యదర్శి జంగంపల్లి విజయ్, బీసీ సెల్ అధ్యక్షుడు ముంజ కిషన్ గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు ఏలేటి మహేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గణేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులు

నవతెలంగాణ-కథలాపూర్

కథలాపూర్ మండలంలోని చింతకుంట, భూషణ్‌రావు పేట గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గ అభ్యర్థి ఆది శీనివాస్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆది శీను మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు కచ్చితంగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాయత నాగరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీమ్, పులి హరి ప్రసాద్, గంగాధర్, అంజయ్య, కాశావత్రి వంశీ పాల్గొన్నారు.

కార్మికులకు పురస్కారాలు అందజేత



పురస్కారాలు అందజేస్తున్న డీపో మేనేజర్

నవతెలంగాణ-కోరుట్ల

ఆర్టీసీ డిపోలో ఆగస్టులో ప్రతిభ కనపరిచిన కండక్టర్, డ్రైవర్‌లకు శనివారం ప్రగతి చక్రం పురస్కారాలను డిప్యూటి రీజినల్ మేనేజర్ సత్య నారాయణ అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ విజయ మాదురి మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగస్తులు, ప్రయాణికులకు మెరుగైన ప్రయాణాన్ని అందించి, ప్రతి ఉద్యోగి భవిష్యత్తులో ప్రశంసా పత్రాలు, క్యాష్‌బ్యాక్ అందరూ తీసుకోవాలని కండక్టర్, డ్రైవర్‌లకు సూచించారు. ఆర్టీసి సిబ్బంది, జీపీ సింగ్, ఐఆర్‌కె రెడ్డి, మహేందర్, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

తనిఖీల్లో నగదు పట్టివేత

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

మండల పరిధిలోని జిల్లా సరిహద్దు గల గండి హనుమాన్ వద్ద ఏర్పాటు అంతర్ జిల్లా చెక్ పోస్ట్ వద్ద తనిఖీల్లో లక్ష రూపాయల నగదును పోలీసులు పట్టుకున్నారు. నగదుకు సంబంధించి ఎలాంటి ధృవీకరణపత్రాలు చూపకపోవడంతో సీజ్ చేసినట్టు ఉమాసాగర్ తెలిపారు.

ఆరు గ్యారంటీలపై ఇంటింటి ప్రచారం



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పెగడపల్లి

పెగడపల్లి మండల పరిధిలోని నర్సింహుపేట, మ్యాకవెంకయ్యపల్లి గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర రాముగౌడ్ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షుడు బుర్ర రాములుగౌడ్, ఏఎంసీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఒరుగుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి,తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శులు చాట్ల భాస్కర్, గోగూరి సతీష్‌రెడ్డి,కిసాన్ సెల్ పటేల్ సత్య నారాయణరెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కొండం మధు సూదన్, కార్యదర్శి జీలా రాకేష్ యాదవ్, వడ్లూరి ప్రవీణ్ కుమార్, సుంకరి రవి, వంశీధర్‌రావు పాల్గొన్నారు.

కో ఆప్షన్ సభ్యుడికి పరామర్శ

నవతెలంగాణ-కథలాపూర్

మండలంలోని దుంపేట గ్రామానికి చెందిన మండల కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రఫీ తండ్రి మహమ్మద్ రషీద్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. వారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి పరామర్శించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న తహసీల్దార్

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండలంలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ ప్రసాద్ శనివారం పరిశీలిం చారు. వర్షకొండ, కోమటి కొండాపూర్, మూలరాం పూర్, ఎర్దండి వేములకుర్తి, యామాపూర్, తిమ్మాపూర్ గోధుర్ గ్రామాల్లోని పోలీసు కేంద్రాల్లో కరెంట్, తాగునీరు. ఫర్నిచర్, టాయిలెట్, ర్యాంపు నంబర్ రింగ్ లను పరిశీలించారు. ఆయన వెంట ఆర్ఐ గంగాధర్ ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

గడపగడపకు బీఆర్ఎస్



ప్రచారంలో పాల్గొన్న బోయిన్‌పల్లి వినోద్‌కుమార్

నవతెలంగాణ- మేడిపల్లి

ఉమ్మడి మేడిపల్లి మండలంలోని గోవిందారం, వల్లంపల్లి, కల్వకోట, కాచారం గ్రామాల్లో బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహా రావుకు మద్దతుగా ప్రణాళిక సంఘం అధ్యక్షుడు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్‌రావు, ఎంపీపీ దొనకంటి ఉమాదేవి రాజు రత్నాకర్ రావు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వంగ వెంకటేశం, ఏఎంసీ చైర్మన్ రమ్య ఆదిరెడ్డి ,మండల అధ్యక్షులు క్యాతం సత్తిరెడ్డి, వైస్ చైర్మన్ దొంతి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు దేశవేణి కృష్ణ, ఎంపీటీసీ పూర్ణిమా ప్రభాకర్, పల్లి అర్జున్, కర్ణాకర్, మకిలి సురేష్, సర్పంచ్ నాంచారి స్వప్న రాజేందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ -ఎండపల్లి

మండలంలో గోడిశేలపేట గ్రామానికి చెందిన, బీజేపీ పార్టీ ఉమ్మడి వెల్గటూర్ మండల మాజీ అధ్యక్షుడు చక్రపాణి ఆధ్వర్యంలో రాజారాంపల్లిలోని ఓ పంక్షన్ హల్‌లో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో యువకులు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-కథలాపూర్

కథలాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కడారి రాజు గత వారం క్రితం జరిగిన లారీ ఆక్సిడెం ట్‌లో తీవ్రంగా గాయపడ్డాడు. అతనికి దుబాయ్ సంఘం రూ.30వేల ఆర్థిక అందిం చింది. నిరుపేద కుటుంబ కావడం తో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. మానవతా దృక్పథంతో స్పందించిన కథలాపూర్ దుబాయ్ సంఘం సభ్యు లు స్పందించి సాయం చేశారు. ఈ కార్యక్రమంలో కళ్ళెడ మోహన్, తాలూకా మల్లేష్, కల్లెడ సాయి, పుంద్రా జీవన్, రాజేందర్‌రావు పాల్గొన్నారు.

శుద్ధ జల కేంద్రం ప్రారంభం



ప్లాంట్ ప్రారంభిస్తున్న చెన్నమనేని వికాస్‌రావు

నవతెలంగాణ- కథలాపూర్

కథలాపూర్ మండలంలోని గంభీర్‌పూర్ గ్రామంలో శుద్ధ జల కేంద్రాన్ని ప్రతిమ ఫౌండేషన్ చైర్మన్ చెన్నమనేని వికాస్‌రావు దీప దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా తక్కలపల్లి గ్రామంలో సుమారు 200 మంది వరకు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు కంటి సత్యనారాయణ, వెంక టేశ్వర్లు, మల్యాల మారుతి, కాసోజు ప్రతాప్, బీజ వైఎం మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు

నవతెలంగాణ-కోరుట్ల

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ జువ్వాడి నర్సింగరావుకు కేటాయించడం పట్ల ఖతర్‌లో కాంగ్రెస్ అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ నసీర్, మహేందర్, సతీష్, రాహిల్‌ఖాన్, యాసిన్, రమేష్, చిరంజీవి, ఖాజా, రాజన్, దావా, ఫరాజ్ అహ్మద్, బిషాల్‌రాయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల నియంత్రణకు చట్టం తేవాలి

బీకేఎంయూ రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

నవతెలంగాణ - కరీంనగర్

ప్రయివేటు విద్యా, వైద్య సంస్థలలో ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తేవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో దళిత్ సమ్మిట్ జిల్లా స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం బోయిని అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా అట్టడుగు వర్గాలైన దళితులు, గిరిజనులు, మైనార్టీ, వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు అమలు కావడం



మాట్లాడుతున్న కొయ్యడ సృజన్ కుమార్

లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం రాజ్యాంగ హక్కులపై దాడి చేస్తుందని అన్నారు. రాజ్యాంగానికి గుండెకాయలాంటి ప్రజాస్వామ్యం, సామ్యవాదం అనే పదాలను రాజ్యాంగ ప్రవేశిక నుంచి తొలిగించారని, పౌరుల ప్రజాతంత్ర హక్కులపై ఉక్కుపాదం మోపుతున్నారని, రిజర్వేషన్లు, సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. డీహెచ్‌పీహెచ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు తాళపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం దళితులను మోసం చేసిందని ఆరోపించారు. బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనగామ నర్సింగ్ మాట్లాడుతూ.. అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రభుత్వాలే ప్రచార ఉద్యమాన్ని నిర్వహించాలన్నారు. దళిత లిబరేషన్ ఫ్రాంట్ రాష్ట్ర కన్వీనర్ మార్వాడీ సుదర్శన్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేశ్, డీహెచ్‌పీహెచ్ జిల్లా కార్యదర్శి బోయిని తిరుపతి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వడ్ల రాజు, రాయికంటి శ్రీనివాస్, అందే స్వామి, విలాసాగరం అంజయ్య, దరిపెల్లి అంకుస్, కొంపల్లి సాగర్, పులిపాక సాయి కుమార్, కాంపల్లి అరవింద్, పైడిపల్లి రాజు పాల్గొన్నారు.

'ప్రజలను విస్మరిస్తే ఓటమి తప్పదు'

నవతెలంగాణ - హుజురాబాద్

నమ్మి గెలిపించిన ప్రజలను విస్మరిస్తే బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓటమి తప్పదని టీటీడీపీ హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు రామగిరి అంకుస్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గానీ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గానీ ప్రజల ఆకాంక్ష మేరకు నడవడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ సరైన ప్రతిపక్ష పాత్ర పోషించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాసాని జ్ఞానేశ్వర్ నాయకత్వంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేస్తుందని, ప్రజలు ఆధరించి గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు.

ఎన్నికల నియమాలని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్

నవతెలంగాణ - తిమ్మాపూర్

ఎన్నికల నియమాలను ఉల్లంఘించి మద్యం, నాటుసారా, గంజాయి అమ్మకం, రవాణా చేస్తే చట్టారీత్యా చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్ తెలిపారు. తిమ్మాపూర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మానకొండూర్, చిగురుమామిడి, తిమ్మాపూర్, గన్నేరువరం మండలాల్లో తనిఖీలు నిర్వహించి ఇప్పటివరకు 9లీటర్ల నాటుసారా, 152 లీటర్ల మద్యం, 300 గ్రాముల గంజాయి, గంజాయి తరలించే ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని 11 మందిని అరెస్టు చేసి 55 కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. ఆయా మండలాల తహసీల్దారుల ఎదుట 108 మందిని బైండోవర్ చేసినట్టు తెలిపారు. మద్యం దుకాణదారులు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే 8712658810 నెంబర్‌కు ఫోన్‌చేసి చెప్పాలని కోరారు.

మానేరులో అంతర్జాతీయ జూడో దినోత్సవం

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ మానేరు విద్యాసంస్థలలోని జూడో అకాడమీలో శనివారం జిగారో కనో జయంతిని పురస్కరించుకొని ప్రపంచ జూడో దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను మానేరు విద్యాసంస్థల ప్రిన్సిపాల్ జి.సరితారెడ్డి కట్ చేసి జూడో విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..ఆత్మ స్థైర్యానికి, ఆత్మరక్షణకు జూడో క్రీడ ఎంతగానో దోహదపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జూడో క్రీడకు పెట్టింది పేరు మానేరు విద్యాసంస్థలు అని అన్నారు. ప్రతి సంవత్సరం మానేరు విద్యాసంస్థల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి జోరు పోటీలను అట్టహాసంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పిల్లల విద్యా ప్రగతికి తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యవసరం



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో

నవతెలంగాణ - మానకొండూర్

మండలంలో అన్నారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్‌రావు హాజరై మాట్లాడారు. విద్యార్థులు చక్కటి విద్యనభ్యసించాలంటే ఉపాధ్యాయుల కృషి ఒక్కటి మాత్రమే సరిపోదని దానికి తోడుగా తల్లిదండ్రులు శ్రద్ధ వహిస్తూ తరచుగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఇంటి వద్ద వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఇతర విద్యార్థులతో పోల్చకుండా వారిని సరియైన మార్గంలో ఉంచడానికి ఉపాధ్యాయులకు సహకరించాలని అన్నారు. ఏ తల్లిదండ్రులైతే తమ పిల్లల పట్ల శ్రద్ధ వహిస్తారో ఆ పిల్లలు ఉన్నత స్థాయికి చేరడానికి అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రతి విద్యార్థి ప్రగతిని తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. ఎంఈఓ మధుసూదనాచారి మాటాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఉన్నతి కార్యక్రమం, విద్యార్థులకు అందించే సీఎం బ్రేక్‌ఫాస్ట్ గురించి హాజరైన పోషకులకు తెలియజేశారు. ప్రస్తుతం జాతీయ స్థాయిలో ప్రతి విద్యార్థికి ఒక యూనిక్ ఐడిని ప్రభుత్వం కేటాయిస్తుందని దీని ద్వారా విద్యార్థులందరికీ ఉపయోగపడుతుందని అన్నారు. పాఠశాల విద్యార్థులందరికీ డీఈవో చేతుల మీదుగా డైరీలు, ఎన్ఎంఎంఎస్ పరీక్ష రాసే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎన్.సుదర్శనం, ఉపాధ్యాయులు శ్యామ్‌రాజ్, కె.శ్రీనివాస్, వై.మమత, ఎం.జైపాల్‌రెడ్డి, ఎ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

వశిష్ట హాస్పిటల్‌ను తక్షణమే సీజ్ వేయాలి

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోనగిరి మహేందర్, బ్రాహ్మణపల్లి యుగంధర్

నవతెలంగాణ-కరీంనగర్

వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఎల్లమ్మ మృతిచెందిందని, ఇందుకు కారణమైన వశిష్ట ప్రయివేటు హాస్పిటల్‌ను తక్షణమే సీజ్ వేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోనగిరి మహేందర్, బ్రాహ్మణపల్లి యుగంధర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొత్తపెల్లి మండలం బావుపేట గ్రామానికి చెందిన ఎదురుగట్ల ఎల్లవ్వ ఈ నెల 7న కడుపునొప్పి రావడంతో జిల్లా కేంద్రంలో ఉన్న వశిష్ట ప్రయివేటు హాస్పిటల్‌కి వచ్చారు. ఆమెకు ఆపరేషన్ చేసి, వారం రోజుల తర్వాత వస్తే కుట్లు విప్పుతామని చెప్పి ఇంటికి పంపించారని, ఆమె ఇంటికి వెళ్లిన తర్వాత మళ్లీ నొప్పి రావడం, రక్తస్రావం కావడంతో ఈ నెల 25న మళ్లీ ఆస్పత్రికి వచ్చిందని తెలిపారు. వైద్యులు



మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోనగిరి మహేందర్, బ్రాహ్మణపల్లి యుగంధర్

సరైన వైద్యం అందించకుండా నిర్లక్ష్యం చేయడంతో 27న మధ్యాహ్నం ఆమె మృతిచెందిందని ఆరోపించారు. ఎల్లవ్వ మృతికి కారకులైన వైద్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి హాస్పిటల్ వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై త్రిసభ్య కమిటీ వేశామని డీఎంఅండ్‌హెచ్ఓ ప్రకటించారని.. కమిటీ సభ్యులు ఎవరి ప్రలోభాలకు తలొగ్గకుండా పారదర్శకంగా విచారణ జరిపి కారణాలను బహిర్గతం చేయాలని కోరారు. అప్పటి వరకు హాస్పిటల్ మూసివేయాలని, లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

తాటి, ఈత చెట్ల తొలగింపుపై ఫిర్యాదు

నవతెలంగాణ-తిమ్మాపూర్

మండలంలోని నల్లగొండ గ్రామానికి చెందిన 437 ,438 సర్వే నెంబర్లలో తాటి, ఈత చెట్ల తొలగింపుపై గౌడ సంఘం నాయకులు శనివారం తహసీల్దార్, ఎక్సైజ్ సీఐకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు.. ప్రభుత్వ భూమిలో కొన్ని సంవత్సరాల క్రితం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో స్థానిక ఎక్సైజ్ అధికారుల సహకారంతో తాటి, ఈత మొక్కలు నాటారు. కొంత కాలంగా స్థానికంగా ఉన్న ధన్వాడ సంపత్‌రావు అనే వ్యక్తి తనకున్న రాజకీయ అండదండలతో ఆ భూమిని కబ్జా చేసుకుని దానిలో ఉన్న అనేక తాటి, ఈత చెట్లను తొలగించారని ఆరోపించారు. శుక్రవారం తన సొంత ట్రాక్టర్‌తో ఆ బంజరు భూమిలో అనేక తాటి, ఈత మొక్కలను తొలగించారని తెలిపారు. గీతకు సిద్ధంగా ఉన్న రెండు తాటిచెట్లను కూకటి వేర్లతో సహా తొలగించారని వాపోయారు. ఈ విషయంపై స్థానిక గీతకార్మికులు అడగగా 'మీకు దిక్కున చోట చెప్పుకోమని' దబాయించారని అన్నారు. ఆ భూమిని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని 560వ జీవో ప్రకారంగా గీత కార్మికులకు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా నాయకుడు మాచర్ల అంజయ్య గౌడ్, గీత కార్మికులు పాల్గొన్నారు.

హమ్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్ పంపిణీ

నవతెలంగాణ - కరీంనగర్

నగరంలో కాపువాడ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యా ర్థులకు హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంస్థ సభ్యురాలు ధనపురి స్వర్ణలత జన్మదినాన్ని పురస్కరించుకొని నోట్‌బుక్స్‌ను అందజేసిట్టు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ధనపురి సాగర్ తెలిపారు. పేద విద్యార్థులకు ఏం అవసరం ఉన్నా తమను సంప్రదిస్తే సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కార్యక్రమంలో శ్రీనయన్, వంశీ పాల్గొన్నారు.



రాత పుస్తకాలతో విద్యార్థులు

రేణిగుంట గ్రామ శివారులో పోలీసుల తనిఖీలు

నవతెలంగాణ - తిమ్మాపూర్

మండలంలోని రేణిగుంట గ్రామ శివారులో ఎల్ఎండీ ఎస్ఐ ప్రమోద్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు. కరీంనగర్‌లోని బోయవాడకు చెందిన ఎం.హెచ్.46 బిఏ 3201 నెంబరు గల కారులో తణుకు సందీప్ అనేక వ్యక్తి తన డ్రైవర్ తటకం సాకేత్‌తో కలిసి వాహనంలో ఎలాంటి ధృవపత్రాలు, ఆధారాలు లేకుండా సుమారు 150 గ్రాముల బంగారు ఆభరణాలు తరలిస్తుండగా పట్టుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో నిబంధనల ప్రకారం పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకొని సంబంధిత అధికారులకు అప్పగించినట్టు పోలీసులు తెలిపారు.

వాగ్దేవిలో ప్రపంచ జూడో దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్‌లోని వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రపంచ జూడో దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పూరెళ్ల రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ.. అమ్మాయిల ఆత్మ రక్షణకు కరాటే, కుంగ్ ఫూ, జూడో లాంటి క్రీడలు ఎంతో దోహద పడతాయని చెప్పారు. ఆగస్టులో కరీంనగర్‌లో జరిగిన 8వ జూనియర్ జూడో చాంపియన్‌షిప్ పోటీల్లో కళాశాల విద్యార్థిని కె.మనీషా పాల్గొని కాంస్య పతకం సాధించిందని తెలిపారు. అలాగే ప్రతి సంవత్సరం కళాశాల నుంచి యూనివర్సిటీ స్థాయిలో విద్యార్థులు అన్ని క్రీడా రంగాలలో పోటీ పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ.మునీందర్‌గౌడ్, పీజీ ఇన్‌చార్జి పి.రమేష్, ఫిజికల్ డైరెక్టర్ ఎ.శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు

డిగ్రీ 5వ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలి

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి

నవతెలంగాణ - కరీంనగర్

శాతవాహన యూనివర్సిటీ పరిధిలో నవంబర్ 1 నుంచి ప్రారంభం అయ్యే డిగ్రీ 5వ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ రిజిస్టర్ వరప్రసాద్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ మామిడిపల్లి హేమంత్, జిల్లా కార్యవర్గ సభ్యుడు నునవత్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సిలబస్ పూర్తికాక ముందే సెమిస్టర్ పరీక్షలను నిర్వహించడం వల్ల విద్యార్థులు పరీక్షల్లో ఏం రాయాలి, ఎలా రాయాలో అర్థం కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీని వల్ల వారి ఉత్తీర్ణత శాతం తగ్గే అవకాశం ఉంటుందని యూనివర్సిటీ అధికారులు ఒకసారి పరీక్షల నిర్వహణపై పునరాలోచించి విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా సిలబస్ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.

పారువెళ్ళలో కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ - గన్నేరువరం

మండలంలోని పారువెళ్ళ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారంటీ పథకాలపై ఇంటింటా ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్యారి అనంతరెడ్డి, బొడ్డు సునీల్, చింతల శ్రీధర్‌రెడ్డి, లింగంపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ
సంపూర్ణ తెలుగు దినపత్రిక
12
రాజన్న సిరిసిల్ల
ఆదివారం | అక్టోబర్ 29, 2023 | www.navatelangana.com

కమనీయం.. శ్రీశాల వెంకన్న రథోత్సవం

- ఉదయం నుంచే బారులు తీరిన భక్తులు
- చంద్రగ్రహణం సందర్భంగా ముందుగా రథోత్సవం



నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : జిల్లా కేంద్రంలో శ్రీశాల లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా సాగాయి. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తుల గోవింద నామస్మరణల మధ్య ఆలయ పురవీధుల్లో రథోత్సవం కమనీయంగా జరిగింది. అక్టోబర్ 21 నుంచి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగాయి. తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల తరహాలోనే ఇక్కడ సైతం ఉదయం, సాయంత్రం వేళల్లో స్వామివారి వాహనసేవలు జరిగాయి. ఉదయం ఆలయంలో అర్చకులు పూర్ణాహుతి, హోమం, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని రథంపై ప్రతిష్ఠించి, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు రథంపై కొలువుదీరిన స్వామివారిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారిని రాష్ట్ర పవర్ లూం, టెక్స్టైల్స్ చైర్మన్ గూడూరు ప్రవీణ్, మున్సిపల్ చైర్పర్సన్ కళా, చక్రపాణి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటలకు రథోత్సవం నిర్వహించవలసి ఉండగా శనివారం రాత్రి చంద్రగ్రహణం సంభవిస్తున్న నేపథ్యంలో రథోత్సవాన్ని ఆలయ అధికారులు మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించారు. స్వామివారు ఉభయదేవేరులతో కలిసి రథంపై పురవీధుల్లో విహరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జాతరకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

బీఆరెస్‌లో న్యాయవాదుల చేరిక



నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

సిరిసిల్లకు చెందిన సీనియర్ న్యాయవాదులు తంగళ్లపల్లి వెంకట్ ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు మంత్రి కేటీఆర్ సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన న్యాయవాదులకు మంత్రి కేటీఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చూసి పార్టీలో చేరినట్లు తెలిపారు. ఎన్నికల్లో బీఆరెస్ కు సంపూర్ణ మద్దతిస్తామని పేర్కొన్నారు. అనంతరం మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ బీఆరెస్ మళ్ళీ అధికారంలోకి రాగానే, కోర్టుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో న్యాయవాదులు కడగండ్ల తిరుపతి, వాతపు మౌళి, కర్రోళ్ల శంకర్,బిగుల్ల బాబు, బర్ల శ్రీనివాస్, మాసం సుమన్, అన్సర్ అలీ, కంసాని రాజేష్, అక్కునపల్లి అజయ్ ప్రశాంత్, లక్ష్మణ్, వెంకట్, తిరుపతి, శేఖర్, తదితరులు ఉన్నారు.

సర్దాపూర్‌లో 17వ బెటాలియన్ సంస్మరణ వారోత్సవాలు



నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : బెటాలియన్ కమాండెంట్ ఎస్.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సమాజంలో శాంతి పరిరక్షణకు అసాంఘిక శక్తులతో జరిగిన పోరాటంలో అసువులు బాసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం శనివారం బైక్ ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ బైక్ ర్యాలీ సర్దాపూర్ లో బెటాలియన్ మెయిన్ గేటు వద్ద నుంచి ప్రారంభమైన జగ్గారావు పల్లె నుండి పెద్దూరు మీదుగా సిరిసిల్ల వరకు కొనసాగింది."పోలీస్ అమరవీరులకు-జోహార్ జోహార్" అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ లు ఎ. జయప్రకాశ్ నారాయణ , యమ్. పార్థసారథి రెడ్డి పాల్గొన్నారు.

అవ్వా.. మంచిగా పోయి రా..



నవతెలంగాణ - వేములవాడ రూరల్

తప్పు చేస్తే శిక్షించడమే తెలిసిన రక్షకభటులు.. వారికి మనసుందని మరోసారి నిరూపించుకున్నారు. తన గోడును వెల్లబుచ్చుకోవడానికి వచ్చిన వృద్ధురాలికి ధైర్యం మేమున్నామని చెప్పి ఔదార్యాన్ని చాటుకున్నారు వేములవాడ రూరల్ ఎస్సై మారుతి. తమ సమస్యను చెప్పుకోవడం కోసం వచ్చిన వృద్ధురాలిని సమస్య పరిష్కరిస్తామని చెప్పి ఆటోలో తమ సిబ్బందితో ఎక్కించి వరి గ్రామానికి క్షేమంగా తీసుకువెళ్లాలని ఆటో డ్రైవర్‌కు చెప్పి ఆమెను గ్రామానికి పంపించారు.

1న బీఎస్పీ సింహగర్జన సభ



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ మండల ఇన్చార్జి లింగాల సందీప్ ఆధ్వర్యంలో సిరిసిల్ల సింహగర్జన భారీ బహిరంగ సభ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. మండల ఇన్చార్జి లింగాల సందీప్ మాట్లాడుతూ.. నవంబర్ 1న రాజన్న సిరిసిల్లలో జరిగే సింహగర్జన సభను బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. సభకు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వస్తున్నారని, లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు అందె శ్రీనివాస్, మండల కోశాధికారి కొప్పెల్లి రాజు, మండల కార్యదర్శులు అందె ఈశ్వర్, బొద్దు కిషన్, సయ్యద్ కరీం, మండల సోషల్ మీడియా కన్వీనర్ గడ్డమీది సాయిచంద్, ఎల్లారెడ్డిపేట టౌన్ అధ్యక్షులు లింగాల నిలేష్, గొల్లపల్లి గ్రామశాఖ అధ్యక్షులు అందె మహేష్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పాలి

కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపెల్లి సత్యనారాయణ



నవతెలంగాణ - ఇల్లంతకుంట : మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేపట్టారు . అనంతరం కవ్వంపల్లి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేండ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత వారికే దక్కిందన్నారు. ఎన్నికల ముందు ఓట్లు దండుకోవడానికి బీసీబంధు, దళితబంధు, గృహలక్ష్మి పేరుతో ప్రజలను మరోసారి మోసం చేయడానికి వస్తున్న బీఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల బెదిరింపులకు భయపడేది లేదని, కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్న అధికార పార్టీ నాయకులను వారికి సహకరిస్తున్న అధికారులను విడిచిపెట్టేది లేదని హెచ్చరించారు. పెద్దలింగాపూర్ వల్లంపట్ల, వంతడుపుల గ్రామాలలో ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు, రెడ్డి సంఘ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వల్లంపట్లలో ఇటీవల మరణించిన నేరెళ్ల లక్ష్మీరాజం కుటుంబాన్ని సత్యనారాయణ పరామర్శించారు. ఈ కార్య క్రమంలో అధ్యక్షుడు రాఘవరెడ్డి, నాయకులు ఉన్నారు.

లోకల్ బిడ్డను.. ఆశీర్వదించండి : ఆది శ్రీనివాస్



నవతెలంగాణ - వేములవాడ : లోకల్ బిడ్డను.. ఆశీర్వదించండి అసెంబ్లీకి పంపండి అంటూ వేములవాడ విలీన గ్రామమైన కోనాయిపల్లి గ్రామంలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్. రేణుకా మాత ఎల్లమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. లోకల్ బిడ్డను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని కోనాయిపల్లి గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు.

విద్యార్థులు పరిశోధనపై 'జిజ్ఞాస' పెంపొందించుకోవాలి..

ప్రభుత్వ అటానమస్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ సతీష్ కుమార్



నవతెలంగాణ - వేములవాడ : సమాజం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు పరిష్కార మార్గాలను చూపించేందుకు విద్యార్థులు డిగ్రీ స్థాయి నుండే పరిశోధనపై జిజ్ఞాసను పెంపొందించుకోవాలని కరీంనగర్ ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటానామస్ డిగ్రీ కళాశాల సీనియర్ సహాయ ఆచార్యులు డాక్టర్ అనంతుల సతీష్ కుమార్ అన్నారు. శనివారం వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జిజ్ఞాస, పరిశోధన కమిటీలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టుల అవగాహన కార్యశాలకు ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్, జిజ్ఞాస సమన్వయకర్త డాక్టర్ అఫ్రొజ్ ఉస్మాని, అకాడమిక్ సమన్వయకర్త మధు రాజేష్,ఐ క్యు ఏసి సమన్వయకర్త డాక్టర్ వి వెంకటేశ్వర్లు, పరిశోధన కమిటీ సమన్వయకర్త డాక్టర్ ఎం మల్లారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

నవతెలంగాణ - బోయినిపల్లి : బోయినిపల్లి మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో శనివారం షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. అల్లం లక్ష్మీ అనే మహిళ ఇల్లు పూర్తిగా దగ్ధం అయింది. గ్రామస్తులు నీళ్లతో మంటలను ఆర్పేందుకు తీవ్రప్రయత్నాలు చేసినప్పటికి ఇంటిలో సామాను, ఫ్రిడ్జ్, టీవీ, తదితర సామాగ్రి పూర్తిగా కాలి బూడిదయ్యాయి. అగ్నిప్రమాదంలో సుమారు 8 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. ఘటన స్థలానికి కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం చేరుకుని 5వేలు ఆర్థిక సహాయం అందించి బాధితు రాలును పరామర్శించారు.

కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్



నవతెలంగాణ - రుద్రంగి

అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా రాష్ట్రానికి వచ్చిన కేంద్ర సాయుధ బలగాలతో రుద్రంగి మండల కేంద్రంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రుద్రంగి మండలంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీసు శాఖ కృషి చేస్తుందని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. మండలంలోని సమస్యాత్మక ప్రాంతాలతో పాటు అన్ని గ్రామాలలో దశలవారీగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తామన్నారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా ప్రజలు నియమ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజేష్, దాదాపు 40మంది బీఎస్ఎఫ్ సాయుధ బలగాలతో పాటు స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు రక్షణ చట్టాలను వినియోగించుకోవాలి

'షీ'టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ - కోనారావుపేట : మహిళలు, యువతుల రక్షణ కోసం ఉన్న చట్టాలను సద్వినియోగపర్చుకోవాలని షీటీం ఎస్ఐ ప్రమీల అన్నారు. కోనరావపేట మండలంలోని కస్తూర్బా పాఠశాల మర్తన్నపేట మార్గదర్శి ఆవాస పాఠశాల విద్యార్థులకు శనివారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు 'చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ బాలబాలికలు వేధింపులకు గురైతే వారి రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, 'షీ'టీం సభ్యులు పాల్గొన్నారు.

బీఎల్ఓలకు శిక్షణ



నవతెలంగాణ - చందుర్తి

ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బూత్ లెవల్ అధికారులకు శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఐసిడీఎస్ అధికారిని శంకరమ్మ శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికలాంగుల ఓటును ఎలా వేయించాలి అని ప్రత్యేకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల బీఎల్‌వోలు పాల్గొన్నారు.